ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 23 ఆగస్టు 2017 | 16 పేజీలు



పాల్వంచలో ప్రభుత్వ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ వివరాలు 11లో



నవరాత్రి వేడుకలకు ఏర్పాట్లు 6లో



ఇసుక అక్రమంగా తరలిస్తున్న 14 ట్రాక్టర్లు పట్టివేత 7లో



పాల్వంచ మండలం జగన్నాథపురంలో ఇళ్ల మధ్యే మురుగు

పేరుకుపోతోంది

డంపింగ్ యార్డుల ఏర్పాటులో వెనుకంజ

పల్లెల్లో కనిపించని పారిశుద్ధ్యం

ప్రజాప్రతినిధులు స్పందిస్తేనే ఫలితం

జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు: 205
డంపింగ్ యార్డులకు అంచనా వేసినవి: 133
ఎంపికైనవి: 124
పనులు జరుగుతున్నవి: 24
చెత్తను సేకరించేందుకు ఉపాధి కూలీలకు కల్పించిన పనిదినాలు: 15 రోజులు

కొత్తగూడెం సంక్షేమ విభాగం, న్యూస్‌టుడే

గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చినపుడే వంద శాతం స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేరుతుందని, ఆ దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నా.. కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వంతో అది పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు. పల్లెలను పారిశుద్ధ్య గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా గతేడాది వెయ్యి జనాభాకు ఒక ట్రై సైకిల్(చెత్త సేకరణ రిక్షా)ను ప్రతి గ్రామ పంచాయతీకి అందించింది. పట్టణాల మాదిరిగానే గ్రామాల్లోనూ ఇంటింటికీ చెత్త సేకరించేందుకు ప్రభుత్వం ఉపాధి కూలీలను వినియోగించుకోవచ్చని ఆదేశాలను సైతం జారీ చేసింది. ఇన్ని చేస్తున్నా జిల్లాలో గ్రామ స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వంతో పారిశుద్ధ్యం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' చందంగా తయారైంది. నిర్వహణ లేక స్వచ్ఛ భారత్ రిక్షాలు మూలనపడ్డాయి. డంపింగ్ యార్డుల ఏర్పాటులో నిర్లక్ష్యంతోపాటు ప్రభుత్వ స్థలాల గుర్తింపులోనూ విపరీత జాప్యం చోటుచేసుకుంటోంది. ఫలితంగా గ్రామాలకు అభివృద్ధి ఫలాలను అందించాలనే ప్రభుత్వ ఆశయానికి అవరోధాలు ఏర్పడుతున్నాయి.

సమస్యలను అధిగమించేందుకు..

పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులతోపాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలన్నా.. ప్రత్యేకంగా కూలీలతో పనులు చేయించేవారు. వారికి కూలీలు డబ్బు చెల్లించడం కూడా ఇబ్బందిగా మారేది. దీంతో పంచాయతీల్లో నిధులు లేవనే సాకుతో చాలా గ్రామాల్లో సక్రమంగా పారిశుద్ధ్య పనులు చేపట్టేవారు కాదు. నెలకోసారి చెత్తను శుభ్రం చేయించడం లాంటివి చేపడుతుండేవారు. ప్రత్యేకించి డంపింగ్ యార్డులు లేకపోవడంతో ఇంట్లోని చెత్తను సమీపంలోనే రహదార్లపైనే వేసేవారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం (మిగతా 2లో)



ఖమ్మం కవిరాజనగర్‌లో మూతపడిన ఎస్‌బీఐ శాఖ

మూతపడిన బ్యాంకులు

నిలిచిన కార్యకలాపాలు

ఉభయ జిల్లాల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

ఖమ్మం గాంధీచౌక్, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమ్మెతో బ్యాంకులు మూతపడ్డాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన అధికారులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఉభయ జిల్లాల్లో కూడా సమ్మె పూర్తి స్థాయిలో విజయవంతమైంది. సమ్మె కారణంగా సుమారు రూ.100 కోట్ల లావాదేవీలు నిలిచిపోయాయి. వందల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొనటంతో బ్యాంకుల్లో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకపోవడంతో ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. ఖమ్మం నగరంతోపాటు మధిర, వైరా, కొత్తగూడెం, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, పెనుబల్లి, తల్లాడ, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో కూడా బ్యాంకులు పనిచేయలేదు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలోని మొత్తం తొమ్మిది యూనియన్లు సమ్మెలో పాల్గొన్నాయి. ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, ఎన్‌సీబీఈ, ఏఐబీఓఏ, బెఫి, ఐఎన్‌బీఈఎఫ్, ఐఎన్‌బీఓసీ, ఎన్‌ఓబీఈ, ఎన్‌ఓబీఓ అసోసియేషన్లు సమ్మెకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బ్యాంకుల ప్రైవేటీకరణ, బ్యాంకింగ్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యోగులు గళం విప్పారు. తమ డిమాండ్లు ప్రభుత్వం (మిగతా 2లో)

మళ్లీ కల్తీ కలకలం

సత్తుపల్లిలో గుట్టు రట్టు

గుంటూరు నుంచి ముడిసరకు

ప్రయోగశాలలకు నమూనాలు



మిల్లులో పెద్దమొత్తంలో నిల్వ ఉన్న కల్తీ కారం, పసుపు ప్యాకెట్లు

ఈనాడు, ఖమ్మం – సత్తుపల్లి, న్యూస్‌టుడే

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారం ఇంకా సద్దుమణగకముందే మరో నకిలీ బాగోతం బయటపడింది. పట్టణాన్ని అడ్డాగా మార్చుకొని కొన్ని నిత్యావసర వస్తువులు కల్తీ చేస్తున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. కారం, పసుపు, నూనె వంటి వాటిని కల్తీ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. స్వల్పకాలంలో ధనార్జనే ధ్యేయంగా వ్యాపారులు కల్తీలకు తెరతీస్తున్నారు. సత్తుపల్లిలోని ఓ కారం తయారీ మిల్లుపై పోలీస్ టాస్క్‌ఫోర్స్ ఇటీవల దాడి చేసి మిల్లును సీజ్ చేసింది. తల్లాడ, కల్లూరు తదితర ప్రాంతాల్లోనూ నకిలీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు ఉన్నట్లు సమాచారం. వాటిపైన నిఘా పెంచి దాడులు చేస్తేనే వీటికి కళ్లెం పడుతుంది.

గుంటూరు నుంచి ముడిసరకు..

సత్తుపల్లి తదితర ప్రాంతాల్లో తయారు చేస్తున్న నకిలీ కారం, పసుపు, నూనెకు సంబంధించిన ముడిసరకు ఏపీలోని గుంటూరు (మిగతా 2లో)

పేరుకుపోతోంది

(మొదటి పేజీ తరువాయి) పోగుకావడంతో వివిధ రకాల వ్యాధులు ప్రబలేవి. ఈ సమస్యలను తొలగించేందుకు ప్రభుత్వం ఒక కచ్చితమైన విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డును ఏర్పాటు చేసుకోవాలని, పట్టణాల మాదిరిగానే గ్రామాల్లోనూ ఇంటింటికి చెత్తను రిక్షాల ద్వారా సేకరించాలని దీనికయ్యే ఖర్చును కేంద్రం భరిస్తుందని పేర్కొంది. అయినా సర్పంచిల్లో, గ్రామ కార్యదర్శుల్లో చలనం లేకపోవడంతో ఇది ముందుకు సాగడం లేదు. చెత్త నిర్వహణలో ఉపాధి నిధులనూ వినియోగించుకోలేకపోతున్నారు.

జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లాల్లో మొత్తం 205 గ్రామ పంచాయతీలున్నాయి. ఈ పంచాయతీల్లో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించేందుకు గత ఏడాది ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా 738 రిక్షాలను అందించారు. కానీ చెత్త సేకరణకు అయ్యే ఖర్చును చెల్లించలేక రిక్షాలను ఉపయోగించకుండా మూలనపడేశారు. దీంతో ఇవి తుప్పుపట్టి నిరుపయోగంగా మారాయి. స్వచ్ఛభారత్ సక్రమంగా సాగాలంటే చెత్త సేకరణకు ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదని ఉపాధి కూలీలను ఉపయోగించుకునేందుకు కేంద్రం అవకాశం కల్పించింది. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని దీనికోసం రూ. 1,55,216 కేంద్రం చెల్లిస్తోంది. డంపింగ్ యార్డు ఏర్పాటు, చెత్తసేకరణకు 744 పనిదినాలు కల్పిస్తోంది. అంటే రోజువిడిచి రోజు గ్రామంలో ఇద్దరు ఉపాధి కూలీల ద్వారా 180 రోజులు చెత్తను సేకరించాలి. ఇలా సేకరించేవారికి సాధారణంగా చెల్లించే రూ. 143 కంటే అధికంగా రూ. 54 కలిపి రూ. 197 అందించేందుకు కేంద్రం నిర్ణయించింది. అయినా ఇప్పటి వరకు జిల్లాల్లో డంపింగ్ యార్డులు నిర్వహణ చేపట్టిన పాపానపోవడం లేదు. 205 పంచాయతీలుండగా 133 పంచాయతీలు ఎస్టిమేషన్ పంపగా 127 మంజూరయ్యాయి. పినపాక -1, బూర్గంపాడు-1, చంద్రుగొండ-3, దమ్మపేట-12, దుమ్ముగూడెం-3, మణుగూరు-2, ములకలపల్లి-2 మొత్తం ఏడు మండలాల్లో కేవలం 24 డంపింగ్ యార్డుల ఏర్పాటుకు మాత్రమే పనులు జరుగుతున్నాయి. ఇక ఉపాధి కూలీలను ఉపయోగించుకున్న పరిస్థితి చూస్తే మరీ దారుణంగా ఉంది. కేవలం దుమ్ముగూడెం 12, బూర్గంపాడు 3 మస్టర్లు మాత్రమే గత రెండు నెలల కిందట నమోదయ్యాయి.

గ్రామస్థాయి అధికారుల అలసత్వం

మండల స్థాయి అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రభుత్వ స్థలాల గుర్తింపు తదితర వాటిని చేపట్టాల్సి ఉంటుంది. కానీ అధికారులు అంతగా పట్టించుకోకపోవడంతో వీటి పురోగతి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' చందంగా ఉంది. ఆయా గ్రామాల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుకు సర్పంచులు కీలక పాత్ర పోషించాల్సి ఉండగా వారికి గ్రామ కార్యదర్శులు తగిన సహకారం అందించాలి. చెత్తను పరిసర ప్రాంతాల్లో పడేయడంతో తలెత్తే సమస్యలను గ్రామస్థులకు అవగాహన కల్పించి స్వచ్ఛభారత్ నిర్వహణకు గ్రామ కార్యదర్శులు తోడ్పాటునందించాలి. కానీ ఇవేం జరగటం లేదు.

రెవెన్యూ సహకారం లేకున్నా నిర్మించొచ్చు..

డంపింగ్ యార్డులు ఏర్పాటు దగ్గరి నుంచి ఉపాధి కూలీలను ఉపయోగించుకొని చెత్తను సేకరించే వరకు సర్పంచిలే కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. కానీ దీనిపై సర్పంచులు అలసత్వం చూపుతుండటంతో పనులు ముందుకు సాగడం లేదు. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుకు రెవెన్యూ అధికారులు స్థలం చూపడం లేదంటూ పేర్కొంటున్నారు. కానీ గిరిజన జిల్లా కావడంతో 1/70 చట్టం అమల్లో ఉంటుంది. డంపింగ్ యార్డుకు స్థలం ఎవరి పేరుపైనా రిజిస్ట్రేషన్ చేయాల్సిన అవసరం ఉండదు. అంటే స్థలం తహసీల్దారే చూపాల్సిన అవసరం లేదని, ప్రజలకు అవసరంలేని, ఎవరిదీకాని, నిరుపయోగంగా గ్రామానికి దూరంగా ఉన్న స్థలాన్ని సర్పంచి, గ్రామ స్థాయి అధికారులు గుర్తించి గ్రామసభలో ఆమోదించి దానిపై ఒక లేఖను ఎంపీడీవోకి అందిస్తే సరిపోతుందని జిల్లా స్థాయి అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇది చాలా సులువని దీనికోసం దీర్ఘకాలంగా సమయం వృథా చేస్తున్నారని పేర్కొంటున్నారు. భవిష్యత్తులో డంపింగ్ యార్డులో వర్మికంపోస్టు తయారు చేసేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ ప్రారంభిస్తే పారిశుద్ధ్యం మెరుగయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. తద్వారా సీజనల్ వ్యాధులు సైతం తగ్గుముఖం పట్టేందుకు అవకాశం ఉంటుంది.

తెరపై ఈనాడు

దుర్గా: ఫిదా పరమేశ్వరీ: లై
పూర్ణ: జయ జానకి నాయక
విశ్వరూప: ఆనందోబ్రహ్మ
మహేశ్వరీ: నేనే రాజు నేనే మంత్రి

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక
వేణుగోపాల్: నేనే రాజు నేనే మంత్రి
శాంతి: లై

భద్రాద్రి రామాలయ వేళలు

ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీ రోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామి వారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ. 100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ. 1,100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ. 100. ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహ స్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ. 100

శాశ్వత సేవలు (పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామి వారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ. 10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ. 1,116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ. 2,500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ. 10 వేలు చెల్లించాలి.

- భద్రాచలం, న్యూస్‌టుడే

మూతపడిన బ్యాంకులు

(మొదటి పేజీ తరువాయి) అంగీకరించే వరకు పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఖమ్మంలో కదం తొక్కిన ఉద్యోగులు

ఖమ్మం నగరంలోని వివిధ ప్రభుత్వరంగ బ్యాంకులకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు జిల్లా పరిషత్ ఎస్‌బీఐశాఖ ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించవద్దని డిమాండ్ చేశారు. రూ. 13 లక్షల కోట్ల మొండిబకాయిలను చట్టాలను సవరించి వసూలు చేయాలన్నారు. బకాయిదారుల పేర్లు బహిరంగపరచాలని కోరారు. బ్యాంకుల్లో ప్రస్తుతం సర్వీసు ఛార్జీల రూపంలో వసూలు చేస్తున్న దోపిడీని అరికట్టాలన్నారు. బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు నర్సింగరావు మాట్లాడుతూ ప్రైవేటు సంస్థలకు, విదేశీ సంస్థలకు ఈదేశంలో బ్యాంకు శాఖలు ఏర్పాటు చేసుకోవటానికి ఎలాంటి లైసెన్సులు ఇవ్వవద్దని అన్నారు. బ్యాంకులను మరింత విస్తరించి అన్ని క్యాడర్‌లలో సరిపడా నియామకాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ అసోసియేషన్ జిల్లా నాయకులు కేవీఎస్ నందన్ మాట్లాడుతూ నష్టాల పేరుతో బ్యాంకులను విలీనం చేసి ఈదేశంలో ఐదు లేదా ఆరు బ్యాంకులు మాత్రమే ఉంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలని అన్నారు. గ్రాట్యుటీ పరిమితిని రూ. 20లక్షల వరకు పెంచాలని నందన్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కోసూరు ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శింగునర్సింహారావు, సీఐటీయూ జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు కూడా ప్రసంగించారు.



మాట్లాడుతున్న ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు చంద్రశేఖర్

మళ్లీ కల్తీ కలకలం

(మొదటి పేజీ తరువాయి) నుంచి వస్తున్నట్లు సమాచారం. సత్తుపల్లి పట్టణానికి సమీపంలోనే ఏపీ సరిహద్దు ఉండటం, విజయవాడ మీదుగా గుంటూరుకు వెళ్లి కావాల్సిన ముడిసరకును తీసుకువస్తున్నారు. సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు తదితర మండలాల్లో తయారు చేస్తున్న నకిలీ కారంలో 50 శాతం ముగ్గు(ముంగిళ్లలో ముగ్గులు వేసే సుద్ద), మరో 50 శాతం అసలు కారం కలుపుతున్నారు. దీనికి కొన్ని రంగులు కలుపుతున్నారు. సుద్ద, కారం పొడి రెండు కూడా కలిసిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ మాదిరి వ్యవహారానికి శ్రీకారం చుడుతున్నారు. ఇక వ్యాపారులు ఉపయోగిస్తున్న 50 శాతం కారం పొడి కూడా నాసిరకమే. తొడిమెలు, తాలు మిర్చి తదితరం వాటిని కూడా మిరప పొడి చేయడానికి వినియోగిస్తున్నారు. తాలు మిర్చి, మంచి మిర్చి కలపడంతో అన్నీ కలిసిపోతున్నాయి. దాంతో కిలో కారం తయారు చేసే వ్యాపారికి సుమారు రూ. 60 నుంచి రూ. 70 వరకు గిట్టుబాటు అవుతుంది. ఊహించని లాభాలు వస్తుండడంతో కల్తీ వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తున్నారు. దీంతో పాటు నూనె, పసుపు కూడా కల్తీ చేస్తున్నారు. సుద్దలో అసలు పసుపు కొంత భాగం కలిపి మార్కెట్‌కు తరలిస్తున్నారు.

రవాణా ఎలా?

సత్తుపల్లి కేంద్రంగా తయారు చేస్తున్న నకిలీ కారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు ఏపీలోకి కూడా వెళ్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి, తల్లాడ, వైరా, ఏన్కూరు, కొణిజర్ల, ఖమ్మం తదితర ప్రాంతాల్లో వీరికి సంబంధించిన దుకాణాలున్నాయి. ఆయా చోట్ల సరకు అయిపోయిందనగానే రవాణా చేసేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట, అశ్వారావుపేట తదితర మండలాలతోపాటు ఏపీలోని జంగారెడ్డిగూడెంలోనూ కొన్ని దుకాణాలలో సత్తుపల్లిలో తయారు చేసిన కారం ఆనవాళ్లు ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి. మిగతా బ్రాండెడ్ ధరల కారం కంటే నకిలీ కారం కనిష్ఠంగా రూ. 50 వరకు ధర తక్కువకు లభిస్తుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజానీకం సదరు కారం వినియోగించడానికి మొగ్గు చూపుతున్నారు. వారికి తెలియకుండానే నకిలీకారం వినియోగిస్తూ రోగాలను 'కొని' తెచ్చుకుంటున్నారు.

అందమైన ప్యాకింగ్‌లు..

నకిలీ కారం, పసుపు తదితర ఆహార ఉత్పత్తులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ తదితర ప్రాంతాల్లో తయారీకి ఉపక్రమించారు. వివిధ రకాల పేర్లను ఉపయోగిస్తున్నారు. వాటి ప్యాకెట్లు విజయవాడ, గుంటూరు నుంచి తీసుకువస్తున్నారు. సత్తుపల్లిలోని ఓ ఇంటిలో కొన్ని వేల సంఖ్యలో కారం, పసుపు పేరుతో ఉన్న ఖాళీ ప్యాకెట్లు కట్టలను గుర్తించారు. సదరు గదిని సీజ్ చేశారు. తయారు చేసిన కారంను సదరు ప్యాకెట్లలో నింపి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఆ పదార్థం ఏమిటీ?

జిల్లా ఆహార తనిఖీ అధికారి చంద్రశేఖర్, సత్తుపల్లి ఎస్. వసంత్‌కుమార్ తదితర బృందం సత్తుపల్లిలోని ఓ ఇంటిలో మంగళవారం తనిఖీలు చేశారు. ఈసందర్భంగా కొన్ని మూటలుగా చేసి పెట్టిన ఆహార పదార్థం గుర్తించారు. పాలిథీన్ సంచుల్లో దీనిని నింపారు. పలు మార్లు ఇది ఏమిటీ? అని అడిగినా సదరు కారం మిల్లు యజమాని చెప్పకపోవడం గమనార్హం. సదరు పదార్థం ఏమిటన్నదీ తెలియాల్సి ఉంది. ఎరుపు రంగులో చాలా తేలికగా ఉన్న ఆ పదార్థం ఏమిటీ? ఎక్కడ నుంచి తెచ్చారు? అన్న విషయం శేషప్రశ్నగా మిగిలింది.

నిలిచిన ఎంఆర్ టీకా ప్రక్రియ

డైల్యూట్ వాటర్ కొరతతో ఇబ్బందులు

జూలూరుపాడు, న్యూస్‌టుడే: ఎంఆర్ టీకా కార్యక్రమం మంగళవారం మండలంలో అర్ధాంతరంగా నిలిచిపోయింది. గత కొన్ని రోజులుగా ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించిన అధికారులు సమన్వయం లోపంతో టీకా వేయకుండా నిలిపివేశారు. టీకా మందులో కలిపే డైల్యూట్ వాటర్ పంపిణీ చేయకపోవడంతో మండలంలోని 7 కేంద్రాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమం ఆగిపోయింది. దీంతో తల్లిదండ్రులు, పిల్లలు మధ్యాహ్నం వరకు ఆయా కేంద్రాల్లో ఎదరు చూసి ఇంటిముఖం పట్టారు. ఇదిలా ఉండగా అసలు టీకా మందులో కలిపే డైల్యూట్ వాటర్‌ను ఎందుకు పంపిణీ చేయలేదనే దానిపై కింది స్థాయి సిబ్బంది, పై స్థాయి అధికారులు చెప్పే మాటలకు పొంతన లేకుండాపోయింది. సోమవారం జూలూరుపాడు పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి దయానంద స్వామి తదుపరి తీసుకున్న నిర్ణయం వైద్యశాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

అసలేం జరిగింది..

ఈనెల 17న మండలంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభమైంది. 9నెలలు వయస్సు నుంచి 15ఏళ్లలోపు పిల్లలు మొత్తం 8,263 మంది ఉన్నారు. ఈ నెల 17181921 తేదీల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. తొలి రెండు రోజులు వ్యాక్సిన్‌లో డైల్యూట్ వాటర్ కలిపారు. 19, 21 తేదీల్లో వాటర్ లేకపోవడంతో సమాచారం ఉన్నతాధికారులకు తెలిపామని వైద్యురాలు గీత చెపుతున్నారు. పై అధికారుల సూచన మేరకే సాధారణ స్టెరిలైజ్ వాటర్‌ను టీకా మందులో కలిపి పిల్లలకు ఇచ్చామన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 21న జిల్లా పరిశీలకుడు సునిల్ సోధి కేంద్రాలను సందర్శించిన సమయంలో ఈ విషయాన్ని గమనించారు. అదే రోజున విషయాన్ని జిల్లా వైద్యాధికారి దయానంద స్వామికి తెలిపారు. దీంతో ఆయన పీహెచ్‌సీని సందర్శించారు. స్టెరిలైజ్ వాటర్ ఎందుకు కలిపారంటూ ఫార్మాసిస్టు శంకర్‌ను ప్రశ్నించారు. తాను వైద్యురాలు గీత చెప్పిన ప్రకారమే చేశానని చెప్పడంతో ఆమెను కూడా ప్రశ్నించారు. దీంతో తాను ఉన్నతాధికారులకు తెలిపానని వారి సూచన మేరకే ఇలా చేశామని సమాధానం చెప్పడంతో ఫార్మాసిస్టు శంకర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు పంపారు. వైద్యురాలు గీతకు షోకాజు నోటీసు జారీ చేసినట్లు పేర్కొన్నారు. వీరిద్దరూ ఒప్పంద ఉద్యోగులే కావడం గమనార్హం. వ్యాక్సిన్ వాయిల్స్‌కు సరిపడా వాటర్‌ను పంపిణీ చేయాలనే విషయం అధికారులకు ఎందుకు తెలియలేదన్నది చర్చనీయాంశంగా మారింది. తప్పిదం ఎవరదనేది తేలాల్సి ఉన్నా కింది స్థాయి సిబ్బందిపై మాత్రం వేటు వేసి చేతులు దులుపుకున్న అధికారులు మంగళవారం వేయాల్సిన టీకాకు సరిపడా వాటర్ వాయిల్స్ ఎందుకు పంపలేకపోయారో చెప్పడం లేదు. సకాలంలో వీటిని పంపిణీ చేయకపోవడంతో టీకా కార్యక్రమం నిలిచిపోయింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారిపోతోందని ప్రజలు వాపోతున్నారు.

ఏడు కేంద్రాల్లో ఎదురు చూపులు

మంగళవారం మండలంలోని జూలూరుపాడు, గుండెపూడి 1, 2, కేంద్రాలు, దుబ్బతండా, రేగళ్లతండా, సూరారం, సాయిరాంతండాలోని పాఠశాలల్లో వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉంది. మధ్యాహ్నం వరకు వైద్య సిబ్బంది జాడ లేకపోవడంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చరవాణిల ద్వారా వైద్య సిబ్బందిని సంప్రదిస్తూనే ఉన్నారు. చివరకు టీకాలు వేయడం లేదనే సమాచారంతో పిల్లల తల్లిదండ్రులు వెనుతిరిగి వెళ్లారు.

సరఫరాలో కొంత జాప్యం..
కె. రమేశ్, సర్వేలైన్ అధికారి

మంగళవారం వ్యాక్సిన్, వాటర్ వాయిల్స్ పంపిణీలో కొంత జాప్యం జరిగింది. మధ్యాహ్నం 2గంటలకు వీటిని ఆయా పీహెచ్‌సీలకు అందజేశాం. అప్పటికే సమయం మించిపోవడంతో టీకా కార్యక్రమం వాయిదా వేయడం జరిగింది. వాటర్ వాయిల్స్ లేకుంటే సమీపంలోని పీహెచ్‌సీ నుంచి తీసుకోవాలని ముందుగానే సూచించాం. ఆమేరకు వైద్య సిబ్బంది నడుచుకోవాల్సిఉంది.

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	88
రిటైల్ ధర	103
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	170



వైభవంగా సీతారామ కల్యాణం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. రామాలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామివారి కోవెలలో అభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. సింధూర తిలకాన్ని ధరించిన భక్తులు తమలపాకులను సమర్పించారు. ఆలయ ప్రదక్షిణ చేసి జైశ్రీరాం జైహనుమాన్ అంటూ నీరాజనాలు పలికారు. హనుమాన్ చాలీసాను పఠించి కానుకలు సమర్పించారు. ప్రధాన ఆలయంలోని సీతారాముల వారికి అర్చకులు భక్తిశ్రద్ధలతో సుప్రభాతం నిర్వహించి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. వైదిక పెద్దలు క్షేత్ర విశిష్టతపై చేసిన ప్రవచనం తన్మయులను చేసింది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ నిర్వహించి పుణ్యాహ వాచనం చేసి కంకణ ధారణ జరిపారు. కన్యాదానం నిర్వహించి గోత్రనామాలను చదివి ప్రవర జరిపారు. ఉప ప్రధానార్చకులు రామస్వరూప్ పర్యవేక్షణలో సీతమ్మవారికి అత్యంత నిష్టతో యోక్త్రధారణ చేసి రాములవారికి యజ్ఞోపవీత ధారణను కనుల పండువగా జరిపారు. మాంగళ్యధారణ మంత్రముగ్ధులను చేసింది. దర్బారు సేవ ఆధ్యాత్మికతను చాటింది. ఈనెల 25న రామాలయంలో స్వామివారు బంగారు కవచాలతో దర్శనమిస్తారని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. అదేరోజు వినాయక చవితి ఉన్నందున వచ్చే భక్తుల సౌకర్యార్థం అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

కేసీఆర్ పాలన మయసభను తలపిస్తోంది

ఈయూ నిరాహార దీక్షల ప్రారంభంలో కూనంనేని

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: మాయ మాటలతో ప్రజలను, కార్మికులను మోసం చేస్తూ ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చిత్రీకరిస్తూ ముఖ్యమంత్రి సాగిస్తున్న పాలన మయసభను తలపిస్తోందని మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి అన్ని సంస్థల నుంచి వచ్చిన డబ్బులను ప్రభుత్వ పథకాల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్టాండులో నిరాహార దీక్షలను చేపట్టారు. దీక్షల ప్రారంభం అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్పొరేషన్ డబ్బులను దాదాపు వెయ్యికోట్ల వరకు ప్రభుత్వం తీసుకుంటూ వారి డబ్బులను వారికి వెచ్చించడానికి ప్రభుత్వం వెనుకాడుతుందన్నారు. ఆర్టీసీలో కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏ మాత్రం చొరవ చూపడం లేదన్నారు. వత్తాసు పలికేలా గుర్తింపు యూనియన్‌ను వెంటబెట్టుకుని కార్పొరేషన్‌లోనూ రాజకీయం చేస్తుందన్నారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు ఒక్కపూటైనా ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం, అక్కడికక్కడే పరిష్కరించే సమస్యలుంటే వాటిని పరిష్కరించడం ఆనవాయితీగా వచ్చేదన్నారు. ఇప్పుడున్న తెరాస ముఖ్యమంత్రి అసలు ప్రజల సమస్యలను తెలుసుకోడానికి సైతం సచివాలయానికి రావడం లేదన్నారు. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రధానమైన 30 డిమాండ్ల సాధన కోసం కొనసాగుతున్న ఆందోళన కార్యక్రమాలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించాలన్నారు. లేనిపక్షంలో ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రీజియన్‌ల పరిధిలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈయూ గ్యారేజీ కార్మికులు, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.



దీక్షలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ఖమ్మంలో క్రీడాశిక్షణ కేంద్రం

నగరంలో పరిశీలించిన భారత క్రీడాప్రాధికార సంస్థ బృందం

ఎంపీ రేణుకాచౌదరి లేఖతో కదిలిన అధికారులు

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

భారత క్రీడాప్రాధికార సంస్థ పర్యవేక్షణలో కొనసాగే ఎస్టీసీ(క్రీడా శిక్షణ కేంద్రం)ను ఖమ్మం నగరంలో ఏర్పాటు నిమిత్తం క్రీడాప్రాధికార సంస్థకు చెందిన అధికారులు, నిపుణుల బృందం మంగళవారం ఖమ్మం నగరంలో పర్యటించింది. ఉప సంచాలకులు శ్రీలత నేతృత్వంలో విలువిద్య శిక్షకురాలు ప్రణీత, సీనియర్ శిక్షకుడు ముస్తఫాతో కూడిన బృందం ముందుగా ఖమ్మం స్టేడియానికి వచ్చి ఇక్కడి పరిస్థితులు పరిశీలించారు. విలువిద్య సంఘం ఆహ్వానం మేరకు ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ స్టేడియానికి వచ్చారు. అధికారుల బృందంతో మాట్లాడారు. స్థానికంగా ఎలాంటి సహకారమైనా ఇస్తానని, సత్వరమే పనులు ప్రారంభించాలని, ఖమ్మం జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి విలువిద్య క్రీడాకారులను చూస్తారని ఎమ్మెల్యే చెప్పడంతో వచ్చిన ప్రతినిధి బృందం పూర్తి సంతృప్తి వ్యక్తం చేసింది.

స్థలం చూపిన ఎమ్మెల్యే: ఖమ్మంలో విలువిద్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి కోరిన నేపథ్యంలో భారత క్రీడాప్రాధికార సంస్థ ప్రతినిధి బృందం వెంటనే ఖమ్మం చేరుకుంది. ఇక్కడికి వచ్చిన ప్రతినిధుల బృందం ఖమ్మం స్టేడియంలో అకాడమి ఏర్పాటు చేయాలనే ఆలోచనతో వచ్చారు. స్టేడియంలో ఇప్పుడున్న ఇరుకు పరిస్థితులో ఇక్కడ విలువిద్య కేంద్రం సాధ్యపడదని చెప్పడంతో మరో అనువైన స్థలం కోసం అంటూ ఊరికి దూరంలోని స్థలాలను పరిశీలించేందుకు బృందం మల్లగుల్లలు పడుతున్న తరుణంలో అదే సమయంలో స్టేడియానికి వచ్చిన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ప్రతినిధి బృందంతో చర్చించి ఊరికి దూరంగా శిక్షణ కేంద్రం ఏర్పాటు వల్ల ఉపయోగం ఉండదని, అనువైన స్థలం చూపిస్తానని ప్రతినిధి బృందాన్ని నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ పక్కనే ఉన్న స్థలాన్ని చూపారు. తర్వాత ఆ స్థలం వాటర్ బోర్డుకు కేటాయించారనే సమాచారం ఉండటంతో కేంద్రీయ విద్యాలయ వద్ద ఉన్న స్థలాన్ని సూచించారు. స్థలాన్వేషణ కోసం పనులు జాప్యం చేయకుండా పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే చెప్పారు.



అధికారులు నిపుణుల బృందానికి అనువైన స్థలాలను చూపుతున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

ఇదీ ఎస్టీసీ...

క్రీడా ప్రాధికార సంస్థ కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో ఎస్టీసీ (స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్) శిక్షణ సంస్థలను ఏర్పాటు చేసింది. ఇక్కడ అంతర్జాతీయ క్రీడాకారుల తయారు చేయడమే లక్ష్యంగా ఉంటుంది. క్రీడాకారులకు స్థాయిగల సదుపాయాలు, భోజన, ఏసీ వసతి గదులు, అంతర్జాతీయ స్థాయి క్రీడా సాధన సామగ్రి అందుబాటులో ఉంటాయి. సహజంగా ఎస్టీసీ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేసినా కనీసం మూడు క్రీడాంశాలు కలిపి ఒక పూర్తిస్థాయి శిక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసింది. క్రీడా ప్రాధికార సంస్థ నిబంధనలు ఇదే విధంగా ఉన్నాయి. విలువిద్య అకాడమి ఏర్పాటు కోసం స్థల పరిశీలన కోసం వచ్చిన అధికారుల బృందం కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విలువిద్యతో పాటు వ్యక్తిగత క్రీడాంశాలు మరో రెండింటిని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జిల్లాలో అత్యంత ఆదరణ ఉన్న వ్యక్తిగత అంశాలైన బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్ అంశాలు ఎంచుకుంటే ఖమ్మం జిల్లాకు బలమైన క్రీడా శిక్షణ వ్యవస్థ అందించినట్లవుతుందని వచ్చిన పరిశీలనాధికారులకు ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ సూచన చేశారు.

నా బాధ్యతగా అభివృద్ధి: ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం జిల్లా క్రీడారంగంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఒక్కోటి పరిష్కరించుకుంటూ పోతున్నాము. విలువిద్య సదుపాయాల కోసం కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తాత్కాలికమే అవుతున్నాయి. క్రీడా ప్రాధికార సంస్థ నుంచి వచ్చే వసతులు మెరుగ్గా ఉంటాయి. అందుకే వచ్చిన అధికారుల బృందం వసతులు లేవని వెనక్కు పోకుండా వారు కోరుకుంటున్న స్థలాలు చూపాము. ఇక్కడ అభివృద్ధి జరగాలి అది నా బాధ్యత.

శిక్షణలు ప్రారంభించండి: కలెక్టర్ లోకేష్‌కుమార్

అకాడమి వ్యవస్థ ఏర్పాటు చేసేవరకు ముందుగా శిక్షణలు ఖమ్మం సర్దార్‌పటేల్ స్టేడియంలో ప్రారంభించండి. అనువైన స్థలాలు ఉన్నాయి. భవవ నిర్మాణాలు జరిగే వరకు స్టేడియంలో శిక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటాము.

అన్ని అనుకూలతలే

శ్రీలత, భారత క్రీడా ప్రాధికార సంస్థ అధికారి

మేడమ్ (రేణుకా చౌదరి) కార్యాలయం నుంచి వచ్చిన లేఖ ఆధారంగా ఖమ్మం వెళ్లి విలువిద్య అకాడమి ఏర్పాటు పనులు చూడమని ఉన్నతస్థాయి నుంచి మాకు ఆదేశాలు వచ్చాయి. ఇందుకు అనుగుణంగానే ఖమ్మం వచ్చాము. ఇక్కడ అన్ని అనుకూల పరిస్థితులే ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే పూర్తి తోడ్పాటు అందించారు. జిల్లా కలెక్టరును కలిశాము. శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాల్సి వస్తే కనీసం మూడు క్రీడాంశాలను కలుపుకొని చేస్తాము. ముందుగా విలువిద్య ప్రాంగణం కోసం అన్వేషించాము. స్థలాన్వేషణలో సమస్యలు లేనందున వెంటనే నివేదిక అందజేస్తాము.

క్రైస్తవులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: పిడమర్తి

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందని ఎస్సీ కార్పొరేషన ఛైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని కొత్తగూడెంక్లబ్‌లో తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రతినిధులతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డేవిడ్ సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో క్రైస్తవ సంక్షేమానికి ప్రభుత్వం రూ.7కోట్ల నిధులను కేటాయించిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రైస్తవులకు ఉండే ఇబ్బందులను తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాసనసభ్యుడు సున్నం రాజయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో ఎస్సీలకు పోడుభూములు కేటాయించాలని పోరాటాలు చేసి ఇప్పించామని, క్రైస్తవుల సంక్షేమానికి తమపార్టీ కట్టుబడి ఉందన్నారు. వారి న్యాయమైన కోరికల సాధనకు పోరాటాలకు వెనుకాడబోమన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తన హయాంలో క్రైస్తవుల సంక్షేమానికి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, కొత్తగూడెం రైటర్స్‌బస్తీలోని బోడగుట్ట వద్ద శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు క్రైస్తవులకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని, ప్రతి మండలంలో సామాజిక భవనాలతోపాటు వివాహ వేదికల ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్రైస్తవుల ఆలయాలపై సానుకూల వైఖరిని ఆశిస్తున్నామని, మరమ్మతులు అవసరమైన చర్చిలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. క్రైస్తవ సంఘ కాపరులకు నెలనెలా రెమ్యూనరేషన్ అందించే విషయంలో చొరవ చూపాలని కోరారు. సీపీఎం నాయకుడు కాసాని అయిలయ్య, కౌన్సిల్ గౌరవాధ్యక్షుడు పాల్‌మల్వాడి, ప్రధాన కార్యదర్శి జాక్విన్, జిల్లా అధ్యక్షుడు ఎం.సంజీవరావు, కన్వీనర్ బాలరాజు, ప్రధాన కార్యదర్శి షాలోమ్‌రాజు, 1, 2 జిల్లాల నుంచి కౌన్సిల్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు. పలు క్రైస్తవ భక్తిగీతాలను ఆలపించారు. ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. ప్రారంభంలో కౌన్సిల్ ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎస్సీకార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి

జిల్లాలో నేటి నుంచి జానపద ఉత్సవాలు

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని 'జానపద జాతర- 2017' పేరిట ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఆగస్టు 22 నుంచి 31 వరకు ఈ ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకున్నారు. జిల్లాలో బుధవారం(నేడు) కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభిస్తారు. బుధవారం పాల్వంచ కేటీపీఎస్ సీతారామ కల్యాణ మండపంలో వేడుకలు ఆరంభం కానున్నాయి. వేడుకల్లో జిల్లాలోని జానపద కళాకారులతో కళారూపాల ప్రదర్శనలను చేపట్టనున్నారు. అన్ని కళారూపాలకు అవకాశాన్ని కల్పించేలా ఎనిమిది కళాబృందాలతో కళాప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి రోజు సాయంత్రం ఆరు నుంచి పదిగంటల వరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో కళాప్రదర్శనలు నిర్వహించాల్సి ఉంది. కళాకారుల పారితోషికాలను రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ చెల్లించనుంది. జానపద జాతర కళాప్రదర్శనలకు అనువుగా వేదికలను ఏర్పాటు, సౌండ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించే బాధ్యతలను జిల్లా పౌర సంబంధాల శాఖ చేపట్టనుంది. స్థానిక జానపద కళాకారులు, సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారులు పరస్పర సమన్వయంతో కళాప్రదర్శనలను నిర్వహించాల్సి ఉండగా, సాంస్కృతిక సారథి కళాకారులకు సాంస్కృతిక ప్రదర్శనల్లో ఒక గంట సమయాన్ని కేటాయించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

నేడు తపాలా ఉద్యోగుల సమ్మె

ఖమ్మం సారథినగర్, న్యూస్‌టుడే: అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఒక రోజు దేశవ్యాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు) సర్కిల్ ఉద్యోగులు బుధవారం సమ్మె చేపడుతున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.ఆర్.సి.రావు మంగళవారం తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఒక రోజు సమ్మెను విజయవంతం చేయాలని కార్యదర్శి కోరారు.

నేడు స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులతో శిక్షణ

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ మిషన్(గ్రామీణ్) పథకం గురించి రాష్ట్ర స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులతో బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, జడ్పీ ఛైర్మన్, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, గ్రామ పంచాయతీల సర్పంచులు, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, సెర్ప్ ఏపీఎంలు, సీసీలు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టు ఎంపికలకు ఆహ్వానం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టు ఎంపికలు ఈనెల 26, 27 తేదీల్లో హైదరాబాదులో జరుగనున్నాయి. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన క్రీడాకారులు 80962 02857 నెంబరుకు సంప్రదించాలని ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆదర్శ్‌కుమార్ కోరారు.

తెదేపా జిల్లా లీగల్ సెల్ కార్యదర్శిగా తోటకూరి శ్రీనివాసరావు

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీ ఖమ్మం జిల్లా లీగల్ సెల్ కార్యదర్శిగా జిల్లాకు చెందిన న్యాయవాది తోటకూరి శ్రీనివాసరావును నియమిస్తూ తెదేపా రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు గంధం గురుమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. అందుకు తోటకూరి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన ద్వారా రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను గత 17 ఏళ్లుగా పార్టీ లీగల్ సెల్ కమిటీలో సభ్యునిగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

కూరగాయల ధరలు(కిలో రూ.ల్లో)

భద్రాచలం: ఉల్లిపాయలు 15, టమాట 60, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 30, పచ్చి మిరప 80, బంగాళదుంపలు 20, వంకాయలు 40, క్యారెట్ 80, క్యాబేజీ 30, మునగకాయ మూడు 10, చింతపండు 100, చేమ దుంపలు 40, ఆనప 15, కాకర 40.

గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

వాజేడు, న్యూస్‌టుడే: గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి హరినాథ్‌ను జిల్లా కలెక్టరు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలోని గుమ్మడిదొడ్డిని ఓడీఎఫ్ గ్రామ పంచాయతీగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. స్వచ్ఛ్ జయహో ప్రారంభించిన నాటినుంచి విధులకు గైర్హాజరవుతున్నారనే సమాచారంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

రూ.38 లక్షలతో సీసీ దారులకు తీర్మానం



పాలక మండలి సమావేశంలో చర్చిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చర్ల, న్యూస్‌టుడే: చర్ల పంచాయతీ పాలక మండలి సమావేశం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచి పున్నం జ్యోతిర్మయి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ కోదండ రామయ్య, జిప్రాని సభ్యురాలు తోటమల్ల హరిత పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలో సాగుతున్న అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చించారు. పంచాయతీ పరిధిలోని గొంపల్లి, లింగాపురం, లింగాపురంపాడు, రాళ్లగూడెంలో రూ.8 లక్షలతో సీసీ దారులను నిర్మించాలని తీర్మానం చేశారు. ఎమ్మెల్యే కోటా నుంచి రూ.30 లక్షలతో మంజూరైన సీసీ దారుల నిర్మాణాలకు సమావేశంలో ఏకవాక్య తీర్మానం చేశారు. పంచాయతీ పరిధిలో చేపడుతున్న ఈవో ఆదిత్య సమావేశంలో వివరించారు. ఉప సర్పంచివరలక్ష్మి, ఈవోఆర్డీ ఎం.వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి శిబిరం నిర్వహించినట్లు అ సంఘం కార్యదర్శి కె.మధుసూదనరావు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు కంటి శిబిరాన్ని ప్రారంభించారు. విశ్రాంత ఉద్యోగులు కలిసికట్టుగా ఉండి సాటి మనిషికి సాయం చేయడం మంచిదన్నారు. హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ ఐ కేర్ సెంటర్ వారు అందిస్తున్న కంటి వైద్యం అందరూ ఉపయోగించుకోవాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు గ్రామ పంచాయతీ తరపు ఏవైన సమస్యలు ఉంటే పూర్తి సహాయ సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరు స్వరూప్, సంఘం అధ్యక్షుడు ఎన్.జీవరత్నం, సంయుక్త కార్యదర్శి భూషణరావు, కమిటీ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏడ్జర్లపల్లి రహదారిపై బైఠాయింపు

వెంకటాపురం, న్యూస్‌టుడే: మరికాల పంచాయతీకి చెందిన ఆదాయ, వ్యయాల లెక్కల నిగ్గు తేల్చాలంటూ మహిళలు ఆందోళన చేశారు. వెంకటాపురం-ఏడ్జర్లపల్లి రహదారుల భవనాలశాఖ మార్గంపై వాడగూడెం వద్ద బైఠాయించి మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. బెస్తగూడెం, వాడగూడేనికి చెందిన మహిళలు, యువత తరలివచ్చి ఇక్కడ నిరసన తెలిపారు. పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఇసుక క్వారీ నుంచి నిల్వలను తీసుకెళ్లేందుకు వచ్చే లారీల వద్ద సొమ్ములు వసూలు చేసి ఖజానాలో జమ చేయలేదని ఆరోపించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం, వీధి దీపాలు వెలగక అవస్థలు పడుతుంటే నిధులు లేవని సాకు చూపుతూ అడ్డదారులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇసుక లారీల నిర్వహణ కారణంగా రహదారులు ఛిద్రమై అధ్వానంగా తయారైనట్లు ఆరోపించారు. రెండు గంటలకుపైగా ఆందోళన కొనసాగడంతో వాహన రాకపోకలు నిలిచాయి. ఎస్సై బండారి కుమార్ ఘటన ప్రాంతానికి చేరుకుని నిరసనకారులతో మాట్లాడారు. మళ్లీ లారీల వద్ద సొమ్ములు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ మేరకు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రాస్తారోకో విరమించారు.



రాస్తారోకో చేస్తున్న మహిళలు

రహదారులకు మోక్షం ఎన్నడు?

ఎమ్మెల్యే దత్తత పంచాయతీ ప్రజల విన్నపం

ఆర్.కొత్తగూడెం(చర్ల), న్యూస్‌టుడే: చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం పంచాయతీలోని కొన్నేళ్లుగా దానవాయిపేట(పాఠశాల నుంచి), ఎస్సీ కాలనీ, ఆర్.కొత్తగూడెంకాలనీ, గుడి వెనుక బజారుతో పాటు ఆర్అండ్‌బీ రహదారి నుంచి చర్ల వరకు రహదారుల నిర్మాణాలకు మోక్షం లభించడం లేదు. పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల్లో రహదారులకు నిధులు కేటాయించాలని కోరుతూ సర్పంచి తుర్రం రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో, మంత్రి తుమ్మలకు ఇప్పటికే విన్నపాలు చేశారు. భద్రాచలం శాసన సభ్యులు సున్నం రాజయ్య దత్తత తీసుకున్న ఈ పంచాయతీలో ఆయా రహదారులు నిర్మించగల్గితే దాదాపుగా పూర్తిస్థాయిలో రోడ్లు బాగుపడ్డట్లే.



పంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారుల మరమ్మతులు

ఆయా గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణాలకు దాదాపు రూ.25 లక్షల వరకు నిధులు అవసరం ఉంటుందని సర్పంచి తెలిపారు. పంచాయతీకు పెద్దగా ఆదాయ వనరులు లేని కారణంగా రహదారుల నిర్మాణాలను పూర్తిస్థాయిలో చేయలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ వివిధ శాఖల నుంచి వచ్చిన నిధులతో పంచాయతీలో ఆశించిన మేర సీసీ రహదారులు నిర్మించారు. దానవాయిపేటలోని పాఠశాల నుంచి ఉన్న రహదారి మరింత అధ్వానంగా మారింది. పంచాయతీ ఆధ్వర్యంలో దానవాయిపేట క్రాస్‌రోడ్ నుంచి కొద్దిమేర సీసీ రహదారి నిర్మాణం జరిగింది. పంచాయతీకు వచ్చే ఆదాయంలో చాలా వరకు విద్యుత్తు బకాయిలకే సరిపోతోంది. సర్పంచి ఆధ్వర్యంలో ఇప్పటికే సీసీ రహదారుల నిర్మాణాలకు పాలక మండలి అనేక వినతి పత్రాలను సమర్పించింది. పంచాయతీ ఆధ్వర్యంలో బురదమయమైన రహదారుల్లో బాగు చేసే పనులు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే కోటా నుంచి రెండు రహదారులు మంజూరయ్యాయి. మిగిలి ఉన్న ఈ రహదారులకు సైతం నిధులు కేటాయిస్తారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. పంచాయతీల్లో బురదమయంగా మారిన ఈ నాలుగు రహదారులకు నిధులు కేటాయించగల్గితే చిన్నపాటి రహదారులు మినహా పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణం పూర్తవుతుంది.



అధ్వానంగా మారిన పాఠశాల రహదారి

దీనికితోడు పంచాయతీలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం దాదాపుగా పూర్తి కావస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణంలోనూ ఈ పంచాయతీ జిల్లాలోనే చక్కటి ప్రగతి సాధించిన పంచాయతీల్లో ఒకటిగా పేరు తెచ్చుకొంది.. ఇప్పటి వరకు నాలుగు సీసీ దారులు పంచాయతీ నిధులతో వేశారు. ఈజీఎస్ నుంచి రెండు సీసీ దారులు వేశారు. పంచాయతీలో మిగిలిన రహదారుల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కోరుతూ సర్పంచి రవి కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా మంత్రిని త్వరలో కలిసి మరోమారు విన్నపాలు చేసేందుకు పాలక మండలి సభ్యులు సమాయత్తం అవుతున్నారు. రహదారుల నిర్మాణాలకు ఎమ్మెల్యే చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారుల నిర్మాణాలు పూర్తిచేసి తీరుతాం - తుర్రం రవికుమార్, సర్పంచి



పంచాయతీలో అందరి సహకారంతో ఇప్పటికే వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావొచ్చింది. ఇదే ప్రగతిని ముున్ముందు సాధించే దిశగా అడుగులు వేస్తున్నాం. పదవీకాలం పూర్తయ్యేలోగా పంచాయతీలో మిగిలిన రహదారుల నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో చేసితీరుతాం. మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే సున్నం రాజయ్య సహకారంతో పూర్తిస్థాయిలో సీసీ రహదారులు నిర్మించాలనేది నా ఆకాంక్ష

దత్తత పంచాయతీపై చొరవ చూపాలి: గొర్ల రాజబాబు, గ్రామస్థుడు



పంచాయతీ అభివృద్ధిలో సర్పంచి మంచి చొరవ చూపుతున్నారు. ఎమ్మెల్యే రాజయ్య దత్తత పంచాయతీ కావడంతో ఆయనపైనే ఆశలు పెట్టుకున్నాం. పంచాయతీలోని పూర్తిస్థాయి సీసీ దారులకు నిధులు కేటాయించాలి.

సమన్వయంతో నిధులు సాధిస్తాం: కూరపాటి వీర్రాజు, వార్డు సభ్యుడు



పాలక మండలి సభ్యులతో పాటు గ్రామ పెద్దల సమన్వయంతో రహదారులకు నిధులు సాధిస్తాం. అధ్వానంగా ఉన్న నాలుగు దారులకు నిధులు కేటాయిస్తే చిన్నపాటి రహదారుల మినహా దాదాపుగా పంచాయతీలో పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణాలు అయినట్లే. నిధుల కోసం ఎమ్మెల్యేకు విన్నవిస్తాం.

గిరిజన ఇసుక సొసైటీకి రక్షణ కల్పించాలి

తహసీల్దారు కార్యాలయం వద్ద మహిళల ఆందోళన

వెంకటాపురం, న్యూస్‌టుడే: గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఇసుక క్వారీ నిర్వహణకు ఆటంకం కలిగిస్తూ గిరిజనులు, గిరిజనేతరుల మధ్య వివాదాలకు ఆజ్యం పోస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మరికాలకు చెందిన గిరిజ గిరిజన ఇసుక క్వారీ నిర్వహణకు రక్షణ కల్పించాలంటూ ఆ పంచాయతీకి చెందిన గిరిజన మహిళలు వెంకటాపురం తహసీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. పంచాయతీ పరిధికి చెందిన గిరిజన కుటుంబాలతో ప్రభుత్వం సొసైటీ ఏర్పాటు చేసి ఇక్కడ మూడేళ్లుగా రీచ్‌ను నిర్వహిస్తూ గిరిజన కుటుంబాలకు ఆర్థికంగా చేయూత ఇస్తుండగా ప్రశాంతంగా ఉన్న ఈ క్వారీపై వివాదాలు సృష్టించేందుకు ఓ పార్టీకి చెందిన నాయకులు గిరిజనేతరులను రెచ్చగొడుతూ రచ్చ చేస్తున్నారని ఆరోపించారు. సొసైటీ నిర్వహణ ద్వారా ఏటా బోనస్ రూపంలో గిరిజన కుటుంబాలకు రూ.వేలల్లో సొమ్ములు వస్తున్నాయని ఆందోళనలు చేస్తే గిరిజనేరులకు సైతం రూ.10 వేల చొప్పున ఇప్పిస్తామంటూ గ్రామంలో ప్రచారం చేసి రెండు రోజులుగా వాడగూడెం, బెస్తగూడెం గ్రామస్థులతో ఆందోళనలు చేయిస్తూ గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. సొసైటీపై తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా ప్రభుత్వంచే అధికారికంగా ఇసుకను కొనుగోలు చేసి ఇక్కడి నుంచి తరలిస్తున్న లారీలను అడ్డుకుంటున్నారని తహసీల్దారు పి.భిక్షం ఎదుట మొరపెట్టుకున్నారు.



తహసీల్దారు కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేస్తున్న గిరిజన మహిళలు

పోలీసులకు ఫిర్యాదు

మరికాల ఇసుక సొసైటీకి చెందిన లారీలను అడ్డుకుంటూ గిరిజనులపై గిరిజనేతరులను రెచ్చకొడుతున్న కాంగ్రెసు పార్టీకి చెందిన పలువురు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గిరిజ గిరిజన సహాయ సహకార ఇసుక సొసైటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సుడిబాక, మరికాల, లక్ష్మీనగరం, దానవాయిపేట, బెస్తగూడెంకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సీఐ రవీందర్‌ను కలిసినట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు పి.రేణుక, సర్పంచి యాలం పద్మ, సభ్యులు సుబ్బలక్ష్మీ, జ్యోతి, సారమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ఇంధనం చోరీ

వెంకటాపురం, న్యూస్‌టుడే: వెంకటాపురం ప్రయాణికుల ప్రాంగణంలో రాత్రి నిలిపిన బస్సులో ఇంధనం చోరీకి గురైన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. భద్రాచలం డిపోకు చెందిన బస్సు రాత్రి 10:30 గంటలకు భద్రాచలం నుంచి వెంకటాపురం చేరుకుంది. డ్రైవర్, కండక్టర్లు ప్రయాణికుల ప్రాంగణంలో బస్సును నిలిపి సమీపంలోని ఆర్టీసీకి చెందిన రాత్రి బస ప్రాంతంలో నిద్రించారు. ఇక్కడి నుంచి ఉదయం 6:15 గంటలకు బయలుదేరేందుకు వాహనాన్ని స్టార్ట్ చేయగా ఎంతకూ కాకపోవడంతో అనుమానం వచ్చి పరిశీలించినట్లు డ్రైవర్ కె.యాకయ్య, కండక్టర్ జి.రవీందర్ తెలిపారు. ఇందనం ట్యాంకు మూత తెరిచి చూడగా సగానికి పైగా ఉండాల్సిన ఇంధనం లేదన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్సై తాతారావు బస్సును పరిశీలించారు.

భద్రాచలం

విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్రగాయాలు

బూర్గంపాడు, న్యూస్‌టుడే: సారపాకలోని సుందరయ్య నగర్‌లో ఓ ఇంటి నిర్మాణం కోసం పని చేస్తున్న శివ అనే వ్యక్తి విద్యుదాఘాతంతో తీవ్రగాయాలై ఆసుపత్రి పాలయ్యాడు. ఓ ఇంటి నిర్మాణం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఇనుప రాడ్డుకు పైన ఉన్న విద్యుత్తు తీగల నుంచి విద్యుత్తు ప్రసారం జరగడంతో షాక్ తగిలింది. భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

తీరనున్న తాగునీటి ఇక్కట్లు

మిషన్ భగీరథ రెండో దశ పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో మారుమూల గ్రామాలకు సైతం తాగునీరు కష్టాలు తీరనున్నాయి. ఇందులో భాగంగా రూ.కోట్లు వెచ్చించి మిషన్ భగీరథ పథకం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు చేరువ కావాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఇంటింటికి నల్లా ద్వారా చక్కటి శుద్ధ నీరు అందించేందుకు కృత నిశ్చయంతో ముందుకు సాగుతోంది. దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ పథకం కింద రెండు దశలుగా నిధులు మంజూరు చేశారు. సుమారు రూ.45 కోట్లతో పర్ణశాల గోదావరి నది వద్ద చేపట్టిన మొదటి దశ పనులు ముగింపు దశకు చేరుకోగా ఇటీవల రెండో దశ కింద తూరుబాక వద్ద సుమారు రూ.12.84 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ దశ పనులకు 2017 మార్చి నెలలో టెండర్లు నిర్వహించగా వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు ఆరుగురు గుత్తేదారులు రక్షిత మంచినీటి పథకం నిర్మాణం పనులను దక్కించుకున్నారు. ఇటీవల నెలరోజుల నుంచి గుత్తేదారులు రక్షిత మంచినీటి పథకం పనులు చేస్తున్నారు.

రెండో దశ కింద 22 గ్రామాలకు తాగు నీరు: మిషన్ భగీరథ పథకం కింద రెండో దశలో మండలంలోని మారుమూల గ్రామాలకు సైతం మంచినీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం 22 రక్షిత మంచినీటి పథకాలను మంజూరు చేసింది. తూరుబాక, ఎన్.లక్ష్మీపురం, పాతబండారిగూడెం, వైట్‌నాగారం, కొమ్మనాపల్లి, చెరుపల్లి, చినార్లగూడెం, ఎర్రబోరు, కొత్తూరు, పెదనల్లబెల్లి, పాతమారేడుబాక, రామచంద్రపురం, కాటాయిగూడెం, జిన్నెగట్టు, పత్తిపాక, చినబండిరేవు, పెద్దనల్లబెల్లి, కేన్‌పేట, దుమ్ముగూడెం, టైలర్‌పేట, ములకనాపల్లి, వెంకట్రాంపురం గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలను నిర్మిస్తున్నారు. ఒక్కో రక్షిత మంచినీటి పథకం సామర్థ్యం దాదాపు 10,000 లీటర్లు నుంచి 60,000 లీటర్ల వరకు ఉంటుంది. ఒక్కో మనిషికి రోజుకు 100 లీటర్లు చొప్పున అందించనున్నారు. 22 గ్రామాల్లో దాదాపు 139 కిలో మీటర్లు పొడవున పైపులైన్లు నిర్మాణం పనులు చేపట్టనుండటంతో పాటు సుమారు 11,713 ఇంటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎత్తుపల్లాలు ఉన్నప్పటికీ కూడా ప్రతీ ఇంటికీ కుళాయిలు ద్వారా తాగునీరు సరఫరా కానుండటం దీని ప్రత్యేకతగా చెప్పవచ్చు.



కాటాయిగూడెంలో నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకు



పర్ణశాల వద్ద పూర్తయిన క్లారిఫ్లోక్యూలేటర్

దాదాపు మొదటి దశ పనులు పూర్తి: పర్ణశాల గోదావరి నది ద్వార సుమారు 90 గ్రామాలకు స్వచ్ఛమైన గోదావరి నీటి జలాలను తాగునీరుగా అందించేందుకు మిషన్ భగీరథ మొదటి దశ పనులకు ప్రభుత్వం సీపీడబ్ల్యుఎస్ పథకం కింద ఎన్‌ఆర్‌డీడబ్ల్యుపీ(టీఎస్పీ) నిధులు సుమారు రూ.45 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో మండలంలో వివిధ గ్రామాల్లో 36 రక్షిత మంచినీటి పథకాలను నిర్మించారు. పర్ణశాల, ధర్మవరం, మారాయిగూడెం, సుంకరకాలనీ, పైదిగూడెం, తాటివారిగూడెం, చినార్లగూడెం, దబ్బనూతలు గ్రామాల్లో 9 సంపులు నిర్మించి 151 కిలో మీటర్లు మేరకు మంచినీటి పైపులైన్లు పనులు పూర్తి చేశారు. పర్ణశాల గోదావరి నదిలో ఇన్‌టేక్ వెల్, 3 లక్షలు లీటర్ల సామర్థ్యం కలిగిన ఓహెచ్‌బీఆర్ (ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) క్లారిఫ్లోక్యూలేటర్, ఏరియేటర్, పంపు హౌస్, రాపిడ్ శాండీ ఫిల్టర్, వాచ్‌మేన్ రూమ్‌లు పూర్తి చేశారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్ణశాల క్రాస్‌రోడ్డు సమీపంలో సుమారు రూ.1.20 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా విద్యుత్తు ఉప కేంద్రం నిర్మించారు. పైదిగూడెం, దబ్బనూతుల, ఆర్లగూడెం, మారాయిగూడెం, తాటివారిగూడెం గ్రామాల్లో విద్యుత్తు నియంత్రికలు విద్యుత్తు లైన్లు ఏర్పాటు పనులు చేస్తున్నారు. పనులు మరికొద్ది రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉండటంతో గ్రామాల్లో ప్రజలకు మంచినీటి సరఫరా జరిగే అవకాశం ఉంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న స్వచ్ఛమైన గోదావరి జలాల తాగునీటి కల తీరనుంది. మిషన్ భగీరథ పనులను ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాసరావు, ఏఈ హరి పర్యవేక్షిస్తున్నారు.

గిరిజన విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించరేం?

వెంకటాపురం, న్యూస్‌టుడే: మన్యంలోని గిరిజన ఆశ్రమ, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక వసతులు మెరుగుపర్చాలని ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామచందర్ రావు అన్నారు. మండలంలోని చిరుతపల్లి బాలికలు, లక్ష్మీనగరం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలను ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. విద్యార్థుల సమస్యలను ఆరా తీసి ఇక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూను అమలు చేయాలని డిమాండు చేశారు. విద్యా సంవత్సరం ఆరంభమై మూడు నెలలు గడుస్తున్నా చిరుతపల్లి ఆశ్రమ బాలికలకు దుస్తులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. లక్ష్మీనగరం బాలుర విద్యార్థులు విద్యుత్తు సమస్యతో సతమతమవుతున్నట్లు పేర్కొన్నారు. రాత పుస్తకాలు సరఫరా చేయకపోతే చదువులు ఎలా కొనసాగిస్తారని గిరిజన సంక్షేమశాఖ అధికారులను ప్రశ్నించారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నామని పాలకులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో నిర్వహణను పట్టించుకోకపోవడంలో నిర్లక్ష్యాన్ని చూపుతున్నారని మండిపడ్డారు. వాజేడు, వెంకటాపురం మండలాలకు ఉపయుక్తంగా ఉన్న చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను జూనియర్ కళాశాలగా స్థాయిని పెంచాలని డిమాండు చేశారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వపరంగా కళాశాల లేకపోవడంతో గిరిజనులు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్ష కార్యదర్శులు కారం ప్రసాద్, ఉయిక గోపి, లక్ష్మణ్, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులైనవారికి రుణాలు మంజూరు చేయాలి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీనగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులు సమావేశం జరిగింది. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు మాట్లాడుతూ.. మండలంలోని ఎల్ఎల్ రోడ్డు మధ్యలో కల్వర్టులు మరమ్మతులకు గురై వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎల్.ఎల్ రోడ్డు(లక్ష్మీనగరం-లక్ష్మీపురం) మీదుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం వైపు నిత్యం అనేకమంది రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. కల్వర్టుల మరమ్మతులు చేపట్టడానికి గతంలో రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించామని ఇంతవరకు వీటిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొంతకాలం నుంచి భద్రాచలం ఐటీడీఏ పీవో పోస్టుతోపాటు ఇతర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయలేదని దీంతో మన్యంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఐటీడీఏకు రెగ్యులర్ పీవోను నియమించాలని డిమాండు చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ట్రైకార్ రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించి ప్రజలకు 8 రకాల నిత్యావసర సరకులను చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు కల్లూరి ప్రసాద్, కల్లూరి రవికుమార్, మర్మం గోపాల్, కోరం పద్మ, సుజాత, శాంతమ్మ, ముత్యాలక్క పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షల విరమణ



దీక్షలను విరమింపజేస్తున్న జిల్లా నాయకులు

వెంకటాపురం, న్యూస్‌టుడే: ఒప్పంద మిరప సాగును సన్న చిన్న కారు రైతులకు కేటాయించాలనే డిమాండుతో వెంకటాపురం చేపట్టిన రిలే నిరాహార దీక్షలను మంగళవారం విరమించారు. ఐదో రోజుకు చేసుకున్న ఈ దీక్షల శిబిరం వద్ద సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట మల్లికార్జునరావు, కాంగ్రెసు జిల్లా నాయకులు చిడెం మోహన్‌రావు నిరసనకారులకు శీతల పానీయం అందజేసి దీక్షలు విరమింపజేశారు. సీపీఎం, సీపీఐ, తెదేపా, కాంగ్రెసు, భాజపాల ఆధ్వర్యంలో ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్నా ఒప్పంద మిరప సాగు నిర్వాహకులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షలను విరమించి భవిష్యత్తు ఆందోళనను ఉద్ధృతం చేయనున్నట్లు ప్రకటించారు. నిరసన కార్యక్రమం కన్వీనర్ వంకా రాములు, తెదేపా నాయకులు పి.జగన్మోహన్‌రావు, చిట్టెం రవి, సీపీఎం నాయకులు చిట్టెం ఆదినారాయణ, కాంగ్రెసు నాయకులు సాంబశివరావు, పలువురు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో ద్విచక్ర వాహనాల ప్రదర్శన చేశారు.

ఆశాలకు మలేరియా కిట్లు పంపిణీ

చర్ల, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలకు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ కోదండ రామయ్య, జిప్రాని సభ్యురాలు తోటమల్ల హరిత, సర్పంచి పున్నం జ్యోతిర్మయి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీడీవో డాక్టర్ నరేశ్, వైద్యాధికారి జానకీరామయ్య మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మలేరియా ప్రభావం పెద్దగా కనిపించలేదని రాబోయే రోజులే కీలకమని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనల్లో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది విధిగా ఇంటింటి సర్వే జరపాలని సూచించారు. మలేరియా ప్రభావిత గ్రామాల్లో ముందస్తుగా మొదటి పర్యాయం దోమల నివారణకు స్ప్రేయింగ్ పనులు పూర్తి చేశామని అన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆశా కార్యకర్తకు మలేరియా కిట్ అందిస్తున్న ప్రజాప్రతినిధులు

మట్టి వినాయక ప్రతిమలనే వాడుదాం

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: వాతావరణ కాలుష్య నివారణ మన అందరి బాధ్యతగా స్వీకరించాలని, వినాయక చవితికి మట్టి వినాయక ప్రతిమలనే వాడదామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఓ హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. లయన్ కార్యదర్శి మాధవరెడ్డితో కలిసి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. బుధవారం ఉదయం 10 గంటలకు భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రోటరీ బస్టాప్‌లో మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ నిర్వహిస్తామని తెలిపారు. పట్టణ ప్రజలు వినాయకుడి ప్రతిమలు పొంది పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఎండీ రఫీ, కేవీ రమణ, రవికుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమలనే వాడదామని చూపుతున్న సభ్యులు

గణేశ్ నవరాత్రి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నెహ్రూ మార్కెట్‌లో నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి వేడుకల ఆహ్వాన పత్రికలను మంగళవారం ఏఎస్పీ సునీల్‌దత్ విడుదల చేశారు. ఏఎస్పీ సునీల్‌దత్ మాట్లాడుతూ.. నెహ్రూ మార్కెట్‌లో నిర్వహించే 32వ గణేశ్ నవరాత్రులు వేడుకలకు అన్ని అనుమతులను తీసుకొని శాంతి భద్రతలతో నిర్వహించాలని సూచించారు. గణేశ్ నవరాత్రి వేడుకల ఆహ్వాన పత్రిక విడుదల కార్యక్రమంలో నెహ్రూ మార్కెట్ గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చారుగుండ్ల దేవిప్రసాద్, చారుగుళ్ల శ్రీనివాస్, కంభంపాటి సురేశ్, ఆచంటి చినమాధవ్, సాయికిరణ్, వెంకటేశ్వరగుప్త పాల్గొన్నారు.



గణపతి నవరాత్రి ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న ఏఎస్పీ సునీల్‌దత్



నవంబరు 10న భద్రాచలంలో నిర్వహించనున్న 'భద్రాద్రి బాలోత్సవ్' కరపత్రాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. చిత్రంలో ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు, తుళ్లూరి పంచాక్షరయ్య తదితరులు

నవరాత్రి వేడుకలకు ఏర్పాట్లు

కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే

గణపతి నవరాత్రులను ఘనంగా నిర్వహించటానికి గూడెం వాసులు సన్నద్ధమవుతున్నారు. ఆయా కాలనీల్లో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగూడెం చినబజార్‌లో భారీ సెట్టింగ్‌లతో గణేశ మండపాలను ఏర్పాటు చేస్తుండగా, రైటర్స్‌బస్తీ, గణేశబస్తీలోని గణేశ మండపాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించిన కమిటీ ఏర్పాటుచేశారు. ఈ కమిటీ కొత్తగూడెం, రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్ ఏరియాల్లో మండపాల నిర్వాహకులకు ఉత్సవ కార్యక్రమాలకు సంబందించిన దిశానిర్దేశం చేయనుంది. మట్టి విగ్రహాల ఏర్పాటు ప్రాధాన్యంపై కాలుష్య నియంత్రణ మండలి, అధికారుల నుంచి ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకపోవడం పట్ల పర్యావరణ ప్రేమికుల్లో ఆవేదన వ్యక్తమవుతుంది. గూడెంలో జరిగే నవరాత్రుల వేడుకలకు రాష్ట్ర వ్యాప్త ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో వందలాదిని మండపాలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో పర్యావరణహితంగా ఉండే మట్టి విగ్రహాలపై కనీస ప్రచారం లోపించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు మండపాల్లో విద్యుత్తు వినియోగానికి సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలంటూ పేర్కొంటున్నాయి. గూడెంలో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసేదిశగా ఆయా మండపాల నిర్వాహకులు హైదరాబాద్ నుంచి విగ్రహాలను తీసుకువచ్చే అనవాయితీని ఈసారి కూడా కొనసాగిస్తున్నారు. డీజేల నిర్వహణ విషయంలో సందిగ్ధత నెలకొంది. ఈ పర్యాయం విగ్రహాల సంఖ్య మరింత పెరగనుందని ఉత్సవ కమిటీ సభ్యులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.



పూర్తికావస్తున్న ప్రత్యేక ఆకర్షణల సెట్టింగులు

పీసీబీ ఆధ్వర్యంలో సుమారు 2 వేల మట్టి విగ్రహాల పంపిణీ

కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏటా మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేస్తున్నారు. ఈసారి 2,500 మట్టివిగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు పీసీబీ ఈఈ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. గతంలో స్థానికంగానే తయారు చేయించగా, ఈసారి హైదరాబాద్ నుంచి విగ్రహాలను తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సాదాసీదాగా ఉండే మట్టివిగ్రహాల స్థానంలో ఈ పర్యాయం సహజరంగులతో ఉన్న మట్టివిగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గతంలో పీసీబీ ఆధ్వర్యంలో పెద్ద మట్టి విగ్రహాలను పంపిణీ చేయడంతో పాటు సంస్థ ఆధ్వర్యంలోనే పెద్ద మట్టి గణేశుడి విగ్రహంతో నవరాత్రుల పూజలు జరిపించేవారు. ఈసారి పెద్ద మట్టి విగ్రహాల ఏర్పాటు ఉండకపోవచ్చని సూచనప్రాయంగా తెలిపారు. విగ్రహాల పంపిణీకి సంబంధించి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించి, వేదికను నిర్ణయించనున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలు పంపిణి చేసే స్వచ్ఛంద సంస్థలతో సమన్వయ విషయం కొలిక్కిరానట్లు తెలుస్తుంది.



నవరాత్రులకు కొలువుదీరనున్న గణపయ్యలు



చినబజార్‌లో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగు

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి: జేసీ

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సంయుక్త కలెక్టర్ రాంకిషన్ అన్నారు. మంగళవారం పాల్వంచ గ్రీన్‌ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రీన్‌ఎర్త్ సొసైటీ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 2012 నుంచి వెయ్యి మట్టి ప్రతిమలు, మొక్కలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అన్నారు. ప్లాసర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకం ద్వారా కలిగే అనర్థాలను కరపత్రాల రూపంలో అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. సంస్థ వ్యవస్థాపకులు రమేశ్ రాథోడ్ మాట్లాడుతూ ఈ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ఈ నెల 24న పాల్వంచ పట్టణ పరిధిలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో వెయ్యి మట్టి ప్రతిమలు, వెయ్యి మొక్కలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఆరెట్ల లక్ష్మణ్, సభ్యులు కిరణ్, ఉపాధ్యాయులు మోహన్‌బాబు, వెంకట్, చిరంజీవి పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కళా జాతర ప్రదర్శన చేపట్టారు. మట్టి విగ్రహాల ప్రాధాన్యం వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యుడు గోపాల్ పాల్గొన్నారు.



గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న జేసీ రాంకిషన్

జిల్లా అభివృద్ధికి పక్కా ప్రణాళిక అవసరం

సున్నం రాజయ్య

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక అవసరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఎమ్మెల్యే సున్నం రాజయ్య అన్నారు. పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ అవకాశాలను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాటలతో కాలం వెల్లదీస్తుందే తప్పితే అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించడంలో విఫలమైందన్నారు. మంగళవారం మంచికంటి భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన ఇంటికో ఉద్యోగం వాగ్దానం నిస్తేజ స్థితికి చేరుకుందన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు సాగించడం లేదన్నారు. మైలారం రాగి గనులను ప్రారంభిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కుతుందన్నారు. కొత్తగూడెంలో 171 జీవో అమలు కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రజలకు ఉపయోగకరంగా లేవన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఇల్లెందు అడ్డరోడ్డు సమీపంలో నిర్మించాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య మాట్లాడుతూ సీతారాం ప్రాజెక్టు పనులను వేగిరం చేయాలని డిమాండ్ చేశారు. కొవ్వూరు రైల్వేలైన్‌కు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ నిర్మించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే. రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సున్నం రాజయ్య

తాలిపేరు ప్రాజెక్టులో మూడు గేట్లు ఎత్తివేత

చర్ల, న్యూస్‌టుడే: తాలిపేరు ప్రాజెక్టుకు మంగవారం మళ్లీ కొద్దిపాటి వరద తాకిడి తగిలింది. దీంతో జలాశయంలో మూడు గేట్లు ఎత్తివుంచి 4 వేల క్యూసెక్కుల మేర వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. వరద కొంత తగ్గుముఖం పట్టడంతో జలాశయానికి నీటిరాక కొంత తగ్గింది.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ఖమ్మం ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ద్వారా ఖమ్మంలోని శ్రీనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రంలో వివిధ కోర్సుల్లో శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశం కల్పిస్తారని, ఆసక్తి గల వారు ఈనెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్స్, హార్డ్‌వేర్, ఎలక్ట్రీషియన్, నర్సింగ్, కాల్‌సెంటర్ తదితర కోర్సుల్లో 18-34 ఏళ్లలోపు పదో తరగతి ఆపైన చదివిన యువత దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల వారు వివరాలకు 99499 47610కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న 14 ట్రాక్టర్లు పట్టివేత


అటవీశాఖ అధికారులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: గుండాల మండలం అనంతోగు, కిన్నెరసాని, ముర్రెడు వాగుల నుంచి అక్రమంగా రసీదులు లేకుండా తరలిస్తున్న 14 ఇసుక ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు సోమవారం అర్ధరాత్రి దాడి చేసి పట్టుకున్నారు. రేంజర్ వెంకన్న తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని లలితాపురం, కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ప్రధాన రహదారిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. ర్యాంపు నుంచి రసీదులు తీసుకున్న యజమానులు కేవలం ఇల్లెందు వరకు మాత్రమే తీసుకురావాలని నిబంధన ఉన్నప్పటికీ ఏకంగా ఇల్లెందు శివారు ప్రాంతాల మీదుగా అక్రమంగా రవాణా చేస్తూ జిల్లాలనే దాటి వ్యాపారం చేస్తున్నారన్నారు. పక్క సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసి అర్ధరాత్రి 14 ట్రాక్టర్లను, యజమానులను అదుపులోకి తీసుకోని వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ దాడిలో అటవీశాఖ సిబ్బంది లక్ష్మయ్య, జయరాం, పాపారావు, చందులాల్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే గణేశ్ మండపాలను నిర్వహించాలి: డీఎస్పీ

పీవీ కాలనీ(మణుగూరు) న్యూస్‌టుడే: వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేయనున్న మండపాలను కమిటీ నిర్వాహకులు పోలీసు నిబంధనల ప్రకారమే నిర్వహించాలని మణుగూరు సబ్‌డివిజనల్ పోలీసు అధికారి భిల్లా అశోక్‌కుమార్ ఆదేశించారు. మణుగూరు ఠాణాలో మంగళవారం మండపాల నిర్వహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. నవరాత్రుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. మండపాల వద్ద భక్తి పాటలే పెట్టాలని, శబ్దం ఎక్కువ వచ్చే విధంగా పెట్టకూడదని అన్నారు. మండపాల వద్ద రాత్రి వేళల్లో కాపాలదారుడిని నియమించుకోవాలని, అన్నదాన కార్యక్రమల్లో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిమజ్జనం సమయంలో బాణాసంచా పేల్చవద్దని ఒకవేళ అలాంటివి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సీఐ కె.మొగిలి, ఎస్సై నరహరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ అశోక్‌కుమార్

వ్యక్తి మృతి

బూర్గంపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కాంపాటి రాము(43) రోడ్డుపై నడుస్తూ కళ్లు తిరిగి కిందపడి మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం... మంగళవారం కూరగాయలు కొనేందుకు మార్కెట్‌కు వచ్చిన రాము ఒక్కసారిగా కళ్లు తిరిగి కిందపడిపోయాడు. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న రాయికి తల తగిలి తీవ్రంగా గాయమయ్యింది. అక్కడి వారు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి భార్య వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బూర్గంపాడు ఎస్సై జి.ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇద్దరు మావోయిస్టు మిలీషియా సభ్యుల నిర్బంధం

చర్ల, న్యూస్‌టుడే: చర్లలో మంగళవారం ఇద్దరు మావోయిస్టు మిలీషియా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. పెదమిడిసిలేరు వెళ్లే రహదారిలోని కలివేరు క్రాస్‌రోడ్డులో ఎస్సై టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ పోలీసులు, ప్రత్యేక పోలీసుల తనిఖీలు సాగిస్తుండగా భట్టిగూడెంకు చెందిన మడవి వినోద్, మూసిక సోమ అను మానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని పట్టుకొని విచారణ చేయగా వారు మిలీషియా సభ్యులుగా రూఢీ అయింది. పట్టుబడ్డ వారిద్దరిపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.



మిలీషియా సభ్యుల అరెస్టును చూపుతున్న ఎస్సై సత్యనారాయణ

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ పట్టివేత

100 క్వింటాళ్ల సరకు స్వాధీనం

తల్లాడ, న్యూస్‌టుడే: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని తల్లాడ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున దాడి చేసి పట్టుకున్నారు. లారీలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసిన బియ్యం లారీని స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం పరిసర ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని లోడు చేసుకుని అక్రమంగా కాకినాడకు తరలిస్తుండగా తల్లాడ వద్ద దీనిని పట్టుకున్నారు. ఈ లారీలో దాదాపు 100 క్వింటాళ్ల మేర రేషన్ బియ్యం బస్తాలు ఉన్నాయి. పోలీసులు బియ్యం లారీని స్టేషన్‌కు తరలించారు. ఖమ్మంకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి దగ్గర నుంచి రేషన్ బియ్యాన్ని కాకినాడకు తరలిస్తున్నట్లు డ్రైవరు, క్లీనరు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. లారీడ్రైవర్ శివప్రసాద్, క్లీనర్ నవీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


తల్లాడ పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం లోడు లారీ

పాఠశాల బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు


బాధితురాలి తలకు తీవ్ర గాయం

సుజాతనగర్, న్యూస్‌టుడే: కొత్తగూడెంకు చెందిన ఓ పాఠశాల బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన సుజాతనగర్ మండల పరిధిలోని వేపలగడ్డ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సింగరేణి విశ్రాంత ఉద్యోగి జామ్ భార్య జయ వేపలగడ్డలో నివాసముంటున్నారు. మంగళవారం కొత్తగూడెం వెళ్లిన ఆమె కొత్తగూడెం నుంచి వేపలగడ్డ వరకు ఆటోలో వచ్చి రోడ్డు దాటి తన ఇంటికి వెళ్లే క్రమంలో సుజాతనగర్ ప్రాంతం నుంచి పాఠశాల విద్యార్థులను దింపి వస్తున్న త్రివేణి పాఠశాలకు చెందిన బస్సు ఆమెను ఢీకొంది. ప్రమాదంలో జయ తలకు తీవ్ర గాయాలయ్యాయి. చేయి విరిగిపోయింది. దీంతో స్థానికులు ఆమెను హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ బస్సును అక్కడే విడిచి పరారయ్యాడు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

ఉపరితలగనిలో పేలుడు... వృద్ధుడికి తీవ్రగాయాలు



అపస్మారక స్థితిలో నర్సయ్య

మణుగూరు, న్యూస్‌టుడే: మణుగూరు ఉపరితల గనిలో నిబంధనలకు విరుద్ధంగా పేలుళ్లు చేపట్టడంతో మంగళవారం ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. ఉపరితల గనిలో పేలుళ్లు చేపట్టేప్పుడు సుమారు 500 మీటర్ల వరకు ఒక్క ప్రాణి కూడా ఉండకూడదు. ఇది తప్పనిసరిగా అనుసరించాల్సిన నిబంధన. మంగళవారం సాయంత్రం మణుగూరు ఉపరితలగనిలో చేపట్టిన పేలుడులో మాత్రం సింగరేణి యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించలేదు. పేలుళ్లు చేపట్టిన విషయం తెలియని నర్సయ్య అనే వృద్ధుడు 500 మీటర్ల పరిధిలో ఉన్నాడు. పేలుడు జరిగిన తర్వాత ఒక బొగ్గుపెళ్ల ఆ వృద్ధుడి తలపై పడింది. దీంతో తీవ్రంగా గాయపడిన నర్సయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే ఏరియా సింగరేణి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సను అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెం పెద్దాసుపత్రికి తరలించారు. స్థానిక సమితిసింగారం పంచాయతీ పరిధిలోని ఉడతానిగుంపునకు చెందిన నర్సయ్య ఓ పని విషయమై గని బయటకు వెళ్లాడు. ఈ క్రమంలోనే పేలుళ్లు జరగడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గనిలో జరిగే పేలుడు సమయంలో 500 మీటర్ల వరకు ఎవరూ ఉండకూడదని గని అధికారి లలిత్‌కుమార్ తెలిపారు. ఈ పరిధిలో చర్యలు తీసుకున్నప్పటికీ నర్సయ్య ఉన్న విషయాన్ని తమ సిబ్బంది గమనించలేదని, అతడికి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పిడుగుపాటుకు ఇల్లు దగ్ధం

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు ఓ గిరిజన మహిళకు చెందిన ఇల్లు దగ్ధమయింది. మంగళవారం మధ్యాహ్న సమయంలో కొద్దిసేపు ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. ఈ సమయంలో మహదేవపురం గ్రామానికి చెందిన నూపా సీతమ్మ అనే గిరిజన మహిళ ఇంటిపై పిడుగు పడింది. దీంతో ఇంట్లో ఉన్న రూ.20,000 నగదు, నిత్యావసర సరకులు, దుస్తులు తదితర వస్తువులు కాలి బూడిదయ్యాయి. సంఘటనా స్థలానికి గిర్దావర్ ఆనంద్‌కుమార్, వీఆర్వో రాజారావు వెళ్లి బాధితుల నుంచి అగ్నిప్రమాద వివరాలను తెల్సుకున్నారు. నర్సాపురం సమీపంలో పిడుగుపాటుకు ఇళ్లలో ఉన్న ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, విద్యుత్తు మీటర్లు, ట్యూబ్‌లైట్లు, టీవీలు కాలిపోయి నష్టం జరిగింది.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


నీటిలో తేలియాడుతున్న వెంకన్న మృతదేహం

తిరుమలాయపాలెం, న్యూస్ టుడే: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘనటపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కాకరవాయికి చెందిన కొత్తపల్లి చిన్న వెంకన్న(43) ఈ నెల 20న ఆదివారం ఉదయం ఇంట్లో నుంచి వ్యవసాయ పొలం వద్దకు బయలుదేరాడు. రెండు రోజులైనా వెంకన్న ఇంటికి రాకపోవడంతో బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామశివారులో ఉన్న ఓ వ్యవసాయ బావిలో పడి మృతి చెంది నీటిపై తేలియాడుతున్నట్లు గుర్తించారు. ఆ బావికి కొంచెం దూరంలో అతని చెప్పులు, అతను తాగే చుట్ట పడి ఉండడం గమనించిన స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవపంచనామ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య లక్ష్మమ్మ, మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి


ఘటనా స్థలంలో నాగరాజు మృతదేహం

అశ్వాపురం, న్యూస్ టుడే: మణుగూరు ప్రధాన రహదారిపై గొల్లగూడెం మూలమలుపు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగపేటకు చెందిన లోకు నాగరాజు(31) భద్రాచలం నుంచి తన ద్విచక్రవాహనంపై మణుగూరు వైపునకు వస్తున్నాడు. గొల్లగూడెం మూలమలుపు వద్దకు రాగానే వర్షం కారణంగా అతని ద్విచక్రవాహనం రహదారిపై అదుపుతప్పి జారి కిందపడి పోయాడు. దీంతో నాగరాజు తలకు తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అశ్వాపురం ఎస్సై పి.సంతోశ్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నాగరాజు మణుగూరులో తాపీ మేస్త్రీగా పని చేస్తున్నాడు.

సినిమా చూపిస్తున్నారు!

(వినోదం కాదు వెతలు)

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే

దైనందిన జీవితంలో వివిధ రకాల పనిఒత్తిళ్లతో ఉన్న సగటు జీవి కాస్తంత వినోదం కోసం సినిమాలకు వెళుతుంటారు. నగరవాసుల్లో ఉద్యోగులు తదితరులు తమ కుటుంబంతో సహా మానసికోల్లాసం కోసం వారానికోసారి థియేటర్లను ఆశ్రయిస్తున్నారు. ఇక విద్యార్థులు, యువత, అభిమానులు ఎవరైనా సరే రెండు గంటల పాటు ఇతర వ్యాపకాలను మరిచి సినిమా చూడటానికి ఆసక్తి చూపుతారు. ప్రేక్షకులకు వినోదాన్ని పంచాల్సిన పలు థియేటర్లు వెతలు కల్గిస్తున్నాయి. సినిమాను చూస్తున్న అనుభూతి కంటే అవస్థలే వెంటాడుతున్నాయి. ధరల బాదుడు పెరుగుతున్నా బాధలు మాత్రం తీరడంలేదు. ఇదీ ఖమ్మం నగరంలో సగటు ప్రేక్షకుడు పడుతున్న పాట్లు.. అధికారుల పర్యవేక్షణ లోపానికి నిదర్శనాలు..








పెంచిన వాహనధరల పట్టిక

సతమతం

సినిమాకి వెళితే చాలు.. ఒకవైపు టికెట్లు.. మరోవైపు వాహన ఛార్జీలు.. ఇంకోవైపు మంచినీటి కొనుగోలు ఇవన్నీ కాక థియేటర్‌లో అపరిశుభ్రత కారణంగా దోమలు కుట్టి జ్వరాన పడితే అదనపు ఛార్జీలు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సగటు ప్రేక్షకుడిని అవకాశమున్న మేరకు దోచుకుంటున్న థియేటర్ యాజమాన్యాలు కనీస వసతులు కల్పించే విషయాన్ని మాత్రం పట్టించుకున్న దాఖలాలులేవు. వసతులపై ఇటు స్థానిక సంస్థలు, అటు రెవెన్యూ అధికారులు పరిశీలించకపోవడంతో నగరంలోని కొన్ని థియేటర్ల యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. వివిధ రూపాల్లో ఛార్జీలు వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలు అందుకనుగుణంగా ప్రేక్షకుడిగా అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. మరుగుదొడ్లలో నిరంతర నీటి సరఫరా, రక్షిత మంచినీరు, లోపల దోమలు లేకుండా చూడడం వంటి అంశాలను పట్టించుకోకపోవడంతో ప్రేక్షకులకు సమస్యలు తప్పడంలేదు. ఎవరైనా ప్రశ్నిస్తే ఇష్టమైతే చూడు లేదంటే లేదు అనే నిర్లక్ష్యపు సమాధానాలు రావడం సర్వసాధారణంగా మారిపోయింది. ఇక కొత్త సినిమా వచ్చిందంటే కొని థియేటర్‌ల సిబ్బంది ప్రేక్షకులపై కర్రపెత్తనం చేసిన సంఘటనలు ఉన్నాయంటే వారి పరిస్థితి ఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు.



నగర థియేటర్లలో ధరల బాదుడు

మౌలిక సదుపాయాలు కల్పించని యాజమాన్యాలు

రెండు గంటల పాటు సగటు ప్రేక్షకుడి అవస్థలు



దోమలతో విలవిల

నగరంలోని థియేటర్లలో సినిమాను ప్రశాంతంగా తిలకించే అవకాశం లేదంటే అతిశయోక్తిలేదు. థియేటర్ పేర్లలో ఉండే ఏసీ లోపల కన్పించదు. థియేటర్ ఏసీకాదు.. ఎయిర్ కూలర్ మాత్రమే అంటూ సూచికలు పెట్టి ప్రజలను మభ్యపెట్టడం వారికి అలవాటుగా మారిపోయింది. హాలు లోపల పరిశుభ్రత లేకపోవడం, దోమల నివారణకు అవసరమైన మందులు చల్లకపోవడం, ఏసీని వినియోగించకపోవడంతో ఏ ఆట చూద్దామన్నా కాళ్లను కుట్టే దోమలను వదిలించుకునేందుకు తిప్పలు పడటంతోనే ప్రేక్షకుడికి సరిపోతుంది. రూ.40 నుంచి రూ.100 వరకు ఉన్న టిక్కెట్ కొనుగోలు చేసుకొని థియేటర్‌లోకి వెళ్లిన ప్రేక్షకుడికి దోమలు చూపే సినిమాకు మతిపోకతప్పదు.

మౌలిక వసతులు పూజ్యం

థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకుడికి రక్షిత మంచినీరు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన యాజమాన్యాలు ఆవైపుగా ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలులేవు. ఎక్కడో మూలన ఓ మంచినీటి ట్యాంకు అలంకారప్రాయంగా ఉంటుంది. దానిని చూడగానే వ్యాధులు గుర్తుకు వస్తాయి. దీంతో బతుకుజీవుడా అంటూ అక్కడే డబ్బులు పెట్టి మంచినీటి ప్యాకెట్, బాటిల్‌ను కొనుగోలుచేసి తాగాల్సిందే. ఇక కొన్ని మరుగుదొడ్ల నిర్వహణ సైతం దయనీయంగా మారింది. నిరంతరం నీటి సరఫరా లేకపోవడంతో కంపు కొడుతున్నాయి. ఇక తప్పని పరిస్థితిలో ముక్కుమూసుకుని వెళ్లాల్సిందే.

మోతెక్కిన వాహన ఛార్జీలు

ఇప్పటికే టికెట్ ధరలు పెంచిన యాజమాన్యాలు ఈనెల ఒకటి నుంచి వాహనాల పార్కింగ్‌కు గతంలో ఉన్న ఛార్జీలను ఒక్కసారిగా రెట్టింపు చేశాయి. వాహనఛార్జీలను పెంచి యాజమాన్యాలు, వాహనాలకు రక్షణ కల్పించే విషయాన్ని మాత్రం పట్టించుకోరు. వాహనాలకు ఎండ, వానల నుంచి రక్షణ కల్పించే విషయంలో ఎటువంటి వసతులు కానరావు. ఛార్జీల వసూళ్ల విషయంలో యాజమాన్యాలదే తుదినిర్ణయం. దీంతో సగటు ప్రేక్షకుడు సినిమాకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ఏసీపై ఏర్పాటు చేసిన సూచిక

'చల్ల'గా దోపిడీ

శీతల పానీయాల అమ్మకాల్లో చేస్తున్న దోపిడీ చూస్తే ప్రేక్షకుల దిమ్మతిరిగిపోవాల్సిందే. ప్రస్తుతం కొన్ని థియేటర్‌లలో శీతలపానీయాల సీసాలకు బదులుగా గ్లాసులతో పంపిణీ చేస్తున్నారు. బయట 300మిల్లీలీటర్ల పానీయానికి రూ.15 నుంచి రూ.20వరకు అమ్మకాలు నిర్వహిస్తుండగా థియేటర్లలో మాత్రం రూ.30 నుంచి రూ.40వసూలు చేస్తున్నారు. వీటిని తనిఖీలు చేసే దిక్కులేకపోవడం, చర్యలు తీసుకునే వారు చూస్తు ఉండడంతో వారి దోపిడీ నిరాటంకంగా కొనసాగుతోంది.



ఎటువంటి రక్షణ లేకుండా ఏర్పాటు చేసిన వాహనాలు

ధరలపై నియంత్రణ లేదు: కృష్ణ, ప్రైవేటు ఉద్యోగి



థియేటర్లలో వివిధ రకాల ఆహార పదార్థాల అమ్మకాలపై నియంత్రణ లేకుండాపోయింది. ఎవరు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేస్తున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి. వాహనాల పార్కింగ్ ధరలు కూడా విపరీతంగా పెంచారు. ఎవరు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ధరల నియంత్రణపై చర్యలు తీసుకోవాలి.

ఏసీ వేసే దిక్కులేదు

ఆర్.వెంకట్రావు, ఖమ్మం




ఏసీ థియేటర్లలో ఎప్పుడు ఏసీ ఉంటుందో ఎప్పుడు ఉండదో తెలియని పరిస్థితి. ఏసీ తక్కువగా ఉండటంతో దోమలపై నియంత్రణ లేకుండాపోతోంది. కొద్దిసేపు థియేటర్లలో సేద తీరుదామంటే అవకాశం ఉండదు. వాహనాల పార్కింగ్ కోసం ధరలు విపరీతంగా పెంచడం సమంజసం కాదు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

తనిఖీలు చేపడతాం

సినిమా థియేటర్లలో పార్కింగ్ ఛార్జీల పెంపునకు సంబంధించి సంయుక్త కలెక్టర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిని పరిశీలిస్తాం. తినుబండారాలు, శీతల పానీయాలపై అదనపు వసూళ్లు, ఏసీ వినియోగం వంటి అంశాలకు సంబంధించి తనిఖీలు చేపడతాం.

ఖమ్మం ఆర్డీవో పూర్ణచంద్ర



ఏసీ అని పెట్టిన బోర్డు

విగ్రహాలకూ తప్పని పన్ను

మూషిక వాహనుడికి ముడి సరుకుల భారం

జీఎస్టీతో 20 శాతం పెరిగిన ధరలు

ఖమ్మం సారథినగర్, న్యూస్‌టుడే

వ్యాపార రంగంలో ఉన్న వారందరు జీఎస్‌టీతో ఒక్కో రకమైన సమస్యను వ్యక్తం చేశారు. కొన్ని రంగాల్లో జీఎస్‌టీతో ధరలు తగ్గగా మరికొన్ని రంగాల్లో పెరిగాయి. ఇదిలా ఉండగా జీఎస్‌టీ ప్రభావం వినాయకుడిపై కూడా పడింది. దీంతో విగ్రహాల ధరలు పెరిగాయి. ఈ పరిణామం మండపాలు ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులపై ఆర్థిక భారం పడింది. భారీ విగ్రహాలన్ని పీవోపీ, పీచు, ఇనుము, ఆయిల్ పెయింట్లతో రూపుదిద్దుకుంటుంది. ఈ ముడి సరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకుంటున్న తయారీదారులు కొంత అధిక ఆర్థిక భారాన్ని మోసారు. దీంతో విగ్రహాల ధరలు పెంచారు. గత ఏడాది కంటే 20 శాతం ధరలు అధికంగా ఉన్నాయి. దీంతో భారీ విగ్రహాల విక్రయాలు గతేడాదితో పోల్చుకుంటే తగ్గాయి.



గత అయిదేళ్లుగా ఖమ్మం, కొత్తగూడెం నగరాల్లో స్థానికంగా ఉండి భారీ విగ్రహాలు తయారు చేసుకుంటున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఏటా రెండు జిల్లాల్లో చిన్న పెద్ద విగ్రహాలు 14 వేల వరకు సిద్ధం చేసి విక్రయిస్తున్నారు. భారీ విగ్రహాల తయారీకి అవసరమైన ముడి సరకులో రాజస్థాన్ రాష్ట్రం నుంచి పీవోపీ, పీచు కేరళ రాష్ట్రం, రంగులు మహారాష్ట్రలోని పుణే నగరం నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో వచ్చిన వరదల కారణంగా సరకు రవాణాలో అనేక ఇబ్బందులు తలెత్తాయి. విగ్రహాల తయారీ మూడు నెలల ముందు నుంచే ప్రారంభించే తయారీ దారులు ముడి సకాలంలో చేరక ఇబ్బందులు పడ్డారు. సమయాభావంతో అనుకున్న సంఖ్యలో విగ్రహాలను తయారు చేయలేకపోయారు. ముడి సరకుపై జీఎస్‌టీ ప్రభావం పడటంతో ఈసారి భారీ విగ్రహాల తయారీ కత్తిమీద సాములా మారిందని రాజస్థాన్ నుంచి ఇక్కడికి వచ్చిన తయారీదారు మోహన్‌లాల్ చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ నుంచి మొత్తం 38 కుటుంబాలు ఖమ్మం నగరంలో విగ్రహాల తయారీ పనిలో ఉన్నాయి. అనుకోకుండా వచ్చిన సమస్యలతో విగ్రహాల ధరలు పెంచక తప్పలేదని నిర్వాహకులు చెప్పారు. రకాలను బట్టి మూడు అడుగుల విగ్రహాలు రూ.3వేల నుంచి రూ.5వేలు, అయిదడుగుల విగ్రహాలు రూ.8వేల నుంచి రూ.12 వేలు, అతి భారీ రకాలు రూ.19వేల నుంచి రూ.31వేల వరకు ధరలు నిర్ణయించారు. భారీ విగ్రహాలు ముందుగా చెప్పిన వారికి మాత్రమే తయారు చేసి ఇస్తున్నామని తయారీదారులు చెప్పారు.



డిగ్రీ విద్యార్థినుల భవితకు భరోసా

కళాశాల విద్యా కమిషనరేట్, యూఎన్‌డీపీ ఒప్పందం

భాగస్వామ్యమైన 'ఐకియా' బహుళజాతి సంస్థ

'దిశ' ప్రాజెక్టుతో పెరగనున్న ఉద్యోగ అవకాశాలు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే

తెలంగాణ ఉన్నత విద్యారంగం ముఖ్యంగా కళాశాల విద్యలో ఇటీవల సంస్కరణలతో పాటు విభిన్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. కేవలం నిర్దేశించిన పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా డిగ్రీ చదువుతున్న విద్యార్థినుల స్వీయ అస్తిత్వ ప్రకటనకి ఆలంబనగా కుటుంబ, సామాజిక, ఆర్థికపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలను తొలగించుకొని నిగూఢంగా తమలో ఉన్న నైపుణ్య ప్రతిభ పాటవాలకు తుది మెరుగులు దిద్దుకునేందుకు 'దిశ' ప్రాజెక్టును రూపొందించింది. గత అక్టోబరులో యూఎన్‌డీపీతో చేతులు కలిపింది. ఐకియా ఫర్నిచర్ బహుళజాతి సంస్థ సహకారంతో కార్యరూపం దాల్చింది.

విలక్షణమైన ఒప్పందం

తెలంగాణ రాష్ట్ర విద్యాకమిషనర్ వాణీ ప్రసాద్ చేపట్టిన 'విద్యార్థి-విద్యార్థిని కేంద్రీకృత' కార్యకలాపాల్లో ఈ ఒప్పందం విలక్షణమైనది. రానున్న రోజుల్లో తెలంగాణ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి విద్యార్థినులకు భవిష్యత్తులో వారు సాధికారికంగా తమ భవితను తీర్చి దిద్దుకునే అవకాశాల్ని తమ 'దిశ'ను మార్చుకునేందుకు కీలకం కానుంది. యూఎన్‌డీపీ ప్రపంచవ్యాప్తంగా వివిధ విద్యా, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, వైద్య రంగాల్లో దశాబ్దాలుగా విభిన్న పద్ధతుల్లో అభివృద్ధికి కృషి చేస్తోంది. అందులో భాగంగా భారతదేశంలో స్థానికంగా ఉన్న వెనుకబాటుతనాన్ని గుర్తించి, ప్రాంతీయంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో గుర్తించి అడుగులు వేస్తోంది. ఏవర్గాలను భాగస్వామ్యం చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చో వారికి చేయూతనిస్తోంది. ఆదిశగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో కీలకమైన డిగ్రీ కళాశాలల విద్యార్థినులను ఎంచుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 50కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.



ఐకియా సంస్థ బహుళ సామాజిక బాధ్యతలతో ముందుకొచ్చింది. ప్రభుత్వ కళాశాలల విద్యార్థినులకు గ్లోబలీకృత ప్రపంచంలో ఉత్తమ మానవీయ వనరుగా అందించేందుకు 'దిశ' ప్రాజెక్టులో భాగమైంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చొరవతో యూఎన్‌డీపీ ఈఒప్పందంలో భారత దేశ వ్యాప్తంగా రెండు, మూడు రాష్ట్రాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తుంది. తెలంగాణలో మాత్రమే కళాశాల విద్యతో ఒప్పందం చేసుకోవటం గమనార్హం. పటిష్టమైన ప్రణాళికతో, సమున్నత లక్ష్యంతో దిశ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. ఒక మిలియన్ విద్యార్థినులకు చేయూతనివ్వటంతో పాటు 2017-18ని 'మహిళల అభ్యున్నతికి' అంకితం చేసింది.

ఒప్పంద లక్ష్యాలు

- ఉన్నతవిద్య-అభ్యసనం-అవకాశాలు
- స్వయం ఉపాధి-అవకాశాలు-మార్గాలు
- ఉద్యోగాన్వేషణ - మార్గాలు - ఉన్న అవకాశాలు
- సాధికారత-అవగాహన - చైతన్యం

..అనే అంశాలపై విస్తృతమైన అవగాహన చైతన్యాన్ని కలిగించటం. ఇందు కోసం హైదరాబాద్‌కు చెందిన 'కాయిన్ కన్సల్టెంట్' సంస్థ ద్వారా కార్యనిర్వహణ చేస్తోంది. తెలంగాణలో ఎంపిక చేసిన కళాశాలల్లోని మొత్తం 21వేల మంది విద్యార్థినులు ఈకార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నారు. ఇప్పటికే ఎంపికైన వాటి 40కి పైగా కళాశాలల్లో యూఎన్‌డీపీ-కాయిన్ కన్సల్టెంట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులను గుర్తించి వారికి ప్రాథమిక అవగాహన కల్పించారు. కళాశాల విద్యాకమిషనరేట్ అకడమిక్ గైడెన్స్ విభాగపు టీఎస్‌కేసీ-యూఎన్‌డీపీ-కాయిన్ కన్సల్టెంట్ సంస్థ త్రియుక్తంగా విద్యార్థినులను క్షేత్రస్థాయిలో గుర్తించి, ప్రణాళికాబద్ధంగా నాలుగు దశల్లో తమ లక్ష్యాన్ని పరిపూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది.

ప్రణాళిక ఇలా..

తొలుత రిజిస్ట్రేషన్ ప్రారంభిస్తుంది. రెండో దశలో సైకోమెట్రిక్ ఎసెస్‌మెంట్ ద్వారా విద్యార్థినుల మానసిక దృక్పథ నైత్యాన్ని, నైపుణ్యాన్ని తెలుసుకోవటం. టీఎస్‌కేసీ తయారు చేసిన ప్రశ్నపత్రం ద్వారా విద్యార్థినుల ఆలోచనా సరళిని అంచనా వేయటం, తమ గురించి తాము తెలుసుకోటానికి ఉపయుక్తమయ్యేందుకు ప్రత్యేకంగా సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించటం. నాలుగో దశలో 1:1 ప్రతి విద్యార్థినిలో ఉండే బిడియం, బలాలు, బలహీనతలు, ఇతర ఆటంకాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేయటం.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడాలంటే డిగ్రీ స్థాయిలోనే ముఖ్యంగా గ్రామీణ, పేదరికం, మధ్యతరగతి విద్యార్థినులు ఎలాంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి, తమ దృఢ సంకల్పానికి ఎలా సానపెట్టుకోవాలి, అనే అంశాలలో ఈకార్యక్రమం గురౌతగటానికి రూపొందించారు. ఇటీవల 'దిశ' ప్రాజెక్టు ద్వారా పలు బహుళజాతి కంపెనీలు ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. గత నెల సూర్యాపేటలో కాయిన్ కన్సలెంట్ సంస్థ నిర్వహించిన ప్లేస్‌మెంట్‌డ్రైవ్‌లో అత్యధిక మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వనపర్తి మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన రాధ, చైతన్య అనే విద్యార్థినులు రోబోటిక్స్‌లో ట్రైనీలుగా ఎంపికయ్యారు. బేగంపేట మహిళా కళాశాల విద్యార్థినులు 10 మంది వివిధ సంస్థల్లో ఎంపికయ్యారు. ఈనెల18న హైదరాబాద్‌లో జరిగిన డ్రైవ్‌లో దాదాపు 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. వీరంతా గత మార్చిలో డిగ్రీ విద్యను పూర్తి చేశారు. ప్రస్తుతం వివిధ కంపెనీలు కళాశాల విద్యతో ఎంఓయూ కుదుర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయి. 80మంది విద్యార్థినులు ఎంపికయ్యే జాబితాలో ఉన్నారు. తెలంగాణ విద్యార్థినులు రానున్న రోజుల్లో ఉత్తమ నైపుణ్య మానవీయ వనరు గల రాష్ట్రంగా మారబోతోందని విద్యావేత్తలు, పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు: ఖమ్మంలోని ఎస్‌ఆర్‌అండ్ బీజీఎన్‌ఆర్, మహిళా డిగ్రీ కళాశాలు, సత్తుపల్లిలోని జేవీఆర్, భద్రాచలం, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు.



సత్ఫలితాలు

గత ఫిబ్రవరిలో జరిగిన ఈ ఒప్పందం రానున్న అక్టోబరు వరకు 21వేల మంది విద్యార్థినులను పూర్తి స్థాయిలో భాగస్వాములను చేయటానికి సంకల్పించారు. ఇప్పటి వరకు 13వేల మందికి ఈప్రాజెక్టులో భాగస్వాములను చేశారు. చాలా మంది విద్యార్థినులు తమ అనుభవాన్ని అనుభూతిని ఫీడ్‌బ్యాక్ ద్వారా వెల్లడించినట్లు కళాశాల విద్య టీఎస్‌కేసీ అధికారులు వెల్లడించారు. కుటుంబ, సామాజిక, మానసిక స్థాయిని అంచనా వేసేందుకు ప్రత్యేకంగా నిర్దుష్టమైన అంశాలకు ప్రాధాన్యత ఇస్తారు. కోర్సులు, ఉద్యోగ అవకాశాలు, సంప్రదించాల్సిన సంస్థ గురించి అవగాహన కల్పిస్తారు.



ఉద్యోగావకాశాలు మెరుగు

డాక్టర్ యూ.వీరభద్రయ్య, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్



ఈ ప్రాజెక్టు ద్వారా డిగ్రీ చదివిన విద్యార్థినులకు ఉద్యోగావకాశాలు మెరుగుపడే అవకాశం ఉంది. ఉద్యోగ నైపుణ్యానికి అవసరమైన శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. వారికి అన్ని విధాలుగా కళాశాలలోనే శిక్షణ ఇస్తాం. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థినులకు ఈప్రాజెక్టు ఒక వరంలాంటిదని చెప్పవచ్చు. చదువుకునే దశలోనే ఇలాంటి అవకాశాలు రావటం చాలా అరుదు.

పేదవర్గాలకు చేయూత

డాక్టర్. ఎం.మాధవి, యూఎన్‌డీపీ సమన్వయకర్త



గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినులకు ఈ ప్రాజెక్టు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనం జరుగుతుంది. మా కళాశాలలో మొత్తం 450మంది విద్యార్థినులు ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు 300 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 106మంది ఎసెస్‌మెంట్ చేశారు. కొత్తగా చేరిన విద్యార్థులకు, పాత విద్యార్థులకు కూడా అవగాహన సదస్సులు ఇప్పటికే నిర్వహించాం. వారికి ఈప్రాజెక్టు గురించి పూర్తిగా వివరించటం జరిగింది.

అమ్మలారా.. అయ్యలారా.. పల్లెటూరోన్ని నేను..

సత్తుపల్లి, న్యూస్‌టుడే

గజ్జెకట్టి వేదికనెక్కి జానపదం పాడితే జనం హారతులు పడతారు. పల్లె నృత్యం చేస్తే ప్రేక్షకులు మంత్రముగ్ధులవుతారు. తండ్రి నుంచి వచ్చిన వారసత్వం నేడు ఆయనకు డాక్టరేట్‌తో పాటు జాతీయ స్థాయి ఖ్యాతిని తెచ్చిపెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో అనేక మందికి జానపద నృత్యం నేర్పటం, చేయటం ద్వారా పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. ఆయనే ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన డా. బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి. బొమ్మారెడ్డి నాగభూషణరెడ్డి కుమారుడు. బ్యాంకాక్, మలేషియా, ఉత్తరాంచల్, లూథియానా తదితర చోట్ల బొమ్మారెడ్డి ప్రదర్శనలు ఇచ్చి మెప్పు పొందారు. జానపద దినోత్సవాల నేపథ్యంలో బొమ్మారెడ్డి విశేష ప్రతిభ గురించి ఈ కథనం..

రెండు దశాబ్దాలుగా రాణింపు

బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి చిన్నతనం నుంచి జానపద నృత్యంలో రాణిస్తున్నారు. ఏలూరులో కోరాడ నరసింహారావు వద్ద జానపద నృత్యంలో శిక్షణ పొందారు. రెండు దశాబ్దాలుగా తనదైన శైలిలో ప్రతిభ చూపుతున్నారు. అమ్మలారా.. అయ్యలారా.. ఊరోణ్ణి నేను.. పల్లెటూరోణ్ణి నేను అనే నృత్యాన్ని పలు వేదికలపై వందల సార్లు ప్రదర్శించి తెలుగు బుక్ ఆఫ్‌రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించారు. దేశవిదేశాల్లో ఇచ్చిన ప్రదర్శనలకు జనం బ్రహ్మరథం పట్టారు. జానపద రంగంలో చేసిన సేవలకు గాను బొమ్మారెడ్డి ఆరేళ్ల క్రితం బెంగళూరులో డాక్టరేట్ పొందారు. వివిధ జిల్లాలు, రాష్ట్రాల్లో నృత్య ప్రదర్శనలు ఇవ్వటం ద్వారా అనేక బహుమతులు పొందారు.

2007లో దిల్లీ జానపదకళా ఉత్సవాల్లో అప్పటి గవర్నర్ నుంచి అవార్డు

1999లో కటక్‌లో జాతీయ స్థాయి నృత్య పోటీలో జానపద నృత్యశ్రీ అవార్డు

2001లో హైదరాబాద్‌లో జానపద నత్యకళా సంస్థ నిర్వహించిన నృత్య పోటీలో అవార్డు

2005లో చెన్నైలో మధువాణి కళాపరిషత్తు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో బహుమతి.

2007లో ఖమ్మంలో నిర్మల పురస్కార్ కార్యక్రమంలో బహుమతి పొందారు.

2008లో హైదరాబాద్‌లో సినారేచే జానపద తపస్వీ అవార్డు అందుకున్నారు.



బొమ్మారెడ్డిని అభినందిస్తున్న మంత్రి తుమ్మల (దాచిన చిత్రం)

పాటలు తిరగేసి పాడటంలో దిట్ట: బొమ్మారెడ్డి అనేక పాటలను తిరగేసి పాడటంలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రస్తుతం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థలో సీఈవోగా పనిచేస్తున్నారు. జిల్లా కళాకారులను ప్రోత్సహిస్తున్నారు.

జానపద నృత్యపాఠశాల ఏర్పాటు లక్ష్యం: బొమ్మారెడ్డి

ఏళ్లుగా జానపద రంగాన్ని నమ్ముకొని ఇదే ఊపిరిగా కళాకారులు జీవిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి బొబ్బలు వచ్చినా నృత్య ప్రదర్శనలు ఇచ్చా. ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఈ రంగానికి మరింత కృషి చేస్తా. జానపద నృత్య పాఠశాల ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఈ విద్యను అందిస్తా.



తనకు లభించిన బహుమతులతో..



వీకే-7 గనిలో స్వచ్ఛ పక్వాడా

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: కొత్తగూడెం ఏరియాలోని వీకే-7గనిలో మంగళవారం స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం ఏర్పాటైంది. గని అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు గని ఆవరణలోని పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆ ప్రాంతంలో మొక్కలను నాటారు. గని మేనేజర్ ఎం.కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ ఆదేశాలమేరకు సింగరేణి వ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలు శుభ్రపడుతున్నాయన్నారు. సేఫ్టీ అధికారి రవికిరణ్, వెంటిలేషన్ అధికారి రామకృష్ణ, పిట్ ఇంజినీర్ అవినాష్ దూబే, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి శంకర్, సంక్షేమాధికారి సుజ్ఞాన్, పీఏ ఉదయభాస్కర్ పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రంచేస్తున్న అధికారులు, ఉద్యోగులు

న్యాయమూర్తికి పితృవియోగం

కొత్తగూడెం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: కొత్తగూడెం అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న సాయిభూపతి తండ్రి సుదర్శన్‌రావు(84) హైదరాబాద్‌లో సోమవారం రాత్రి మృతి చెందారు. సుదర్శన్‌రావు ఉమ్మడి ఏపీ న్యాయశాఖలో 35 ఏళ్లపాటు పనిచేశారు. ఆయన కుమారులు ఇద్దరూ న్యాయమూర్తులే కావడం విశేషం. మంగళవారం కొత్తగూడెం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభలో సీనియర్ సివిల్ జడ్జి జమలేశ్వరరావు సుదర్శన్‌రావు సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. న్యాయమూర్తులు విజయసారథిరాజు, రాధిక, సునితారాణి, శిరీష, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, కార్యవర్గ సభ్యులు జె.గోపీకృష్ణ, ఎ.పార్వతి, కె.రమేష్, న్యాయవాదులు రజాక్, నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి, నీలవేణి, సుజాత, రామ్మూర్తి పాల్గొన్నారు.



సుదర్శన్‌రావు మృతికి మౌనం పాటిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు

ఇదే పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి: మధు

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: కనీస వేతన జీవో అమలుకోసం జరిగిన పోరాట స్ఫూర్తితోనే ఇతర సమస్యల పరిష్కారానికి ఒప్పంద కార్మికులు పోరాటానికి ముందుకు రావాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు కోరారు. మంగళవారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మార్చి నెలలో 9రోజులపాటు సమ్మె నిర్వహించామని, అనంతరం జాతీయ స్థాయిలో పోరాటాలు, కేంద్ర లేబర్ కార్యాలయం ఎదుట పోరాటాలు చేసిన ఫలితంగానే కనీస వేతన చట్టాన్ని అమలు చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. 33 శాతం బోనస్, సమాన పనికి సమాన వేతనం, హైపవర్ కమిటీ వేతనాలు మొదలైన సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని, వీటి పరిష్కారానికి కూడా ఇదేతరహా పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. బి.సాయిలు అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్రగాని కృష్ణయ్య, నాయకులు బుర్ర తిరుపతి, రవి, కుమారస్వామి, వరలక్ష్మి, సంతోష్, సదానందం, సురేష్, శంకర్, సారయ్య, అయిలయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మధు



మాట్లాడుతున్న ఎల్.విశ్వనాథం

పోరాటాలతోనే వేతనాల పెంపుదల

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: పోరాటాల ఫలితంగానే సింగరేణిలో ఒప్పంద కార్మికుల వేతనాల పెంపుదల జరిగిందని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఎల్.విశ్వనాథం అన్నారు. మంగళవారం ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటైన సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నైపుణ్యం లేని కార్మికులకు రూ.359, సెమీస్కిల్డ్ కార్మికులకు రూ.420, నైపుణ్య కార్మికులకు రూ.506, ఎక్కువ నైపుణ్యం ఉన్న కార్మికులకు రూ.593 చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. ఐకాస ఆధ్వర్యంలో జరిగిన అనేక ఆందోళనా కార్యక్రమాల ఫలితంగానే యాజమాన్యం స్పందించిందన్నారు. మోటారు వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు కె.వాసు, ఓబీ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి పరమేశ్, గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు అలీముద్దీన్, నాయకులు రామటెంకె అశోక్, మల్లికార్జున్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: విద్యారంగ పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ కోరారు. మంగళవారం శేషగిరి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ పట్టణ మహాసభ శివ అధ్యక్షతన ఏర్పాటైంది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో పది శాతం రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా విద్యకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తెరాస ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోయిందన్నారు. ఈ మహాసభలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గజ్జెల సందీప్, పారిపర్తి రాజు, ఫహీంఖాన్, చాంద్‌పాషా, జర్పుల ఉపేందర్, కరిష్మా, శివ, శ్రీకాంత్, శ్రీను, మోహన్, రమేశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాహుల్

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కారమయ్యేదాకా బ్యాంకు, పోస్టల్ ఉద్యోగుల తమ ఆందోళనను కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కొత్తగూడెం మాజీ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. పోస్టాఫీస్ సెంటర్ వద్ద జరుగుతున్న ఆందోళన శిబిరాన్ని మంగళవారం సందర్శించిన ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఎలాంటి అలవెన్సులు చెల్లించకుండా వెట్టిచాకిరీ చేస్తున్నామన్నారు. 8గంటల పనివిధానాన్ని కల్పించడంతోపాటు సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పరిష్కారానికి జరుపుతున్న ఆందోళనకు సీపీఐ మద్దతును తెలుపుతుందన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, కార్యదర్శి కంచర్ల జమలయ్య, కార్యదర్శులు వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారపాక రమేశ్, నాయకుడు పిట్టల రాంచందర్ పాల్గొన్నారు.

రేపు 24 పాతకాలనీలో జీఎం పాదయాత్ర

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఈ నెల 24 తేదీ గురువారం 24 పాతకాలనీలో జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ పాదయాత్ర చేస్తారని యాజమాన్యం మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ పాదయాత్రలో స్వచ్ఛ పక్వాడ తీరు పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛభారత్ మిషన్‌పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపింది. కార్మికవాడల్లో నెలకొన్న మౌలిక సమస్యలు, అపరిశుభ్రత తదితర సమస్యలపై జీఎం నేరుగా కార్మిక కుటుంబాలు తెలియజేయాలని కోరింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపింది.

ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: డీఈవో



బ్యాగులు అందిస్తున్న డీఈవో హయగ్రీవాచార్య

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాధికారి హయగ్రీవాచార్య అన్నారు. సంస్థ వృత్తివిద్య కేంద్రంలో ఉచిత ట్యూషన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ నవభారత్ సంస్థ ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన వసతులు కల్పించడం చాలా మంచిదన్నారు. ఇప్పటికే పలు రకాలుగా విద్యార్థుల అవసరాలను తీర్చుతున్న సంస్థకు విద్యార్థులు రుణపడి ఉంటారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసమూర్తి, సీఎస్ఆర్ పాలసీ మేనేజర్ జీఎస్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు సేవలు మరువలేవిని

టేకులపల్లి (ఇల్లెందు), న్యూస్‌టుడే: సింగరేణి ఇల్లెందు ఏరియా కోయగూడెం ఉపరితల గనిలో సర్వేయర్‌గా పనిచేసి కొత్తగూడెం కార్పొరేట్‌కు బదిలీపై వెళ్తున్న వెంకటేశ్వర్లును కేవోసీ అధికారులు, సిబ్బంది సన్మానించారు. వెంకటేశ్వర్లును శాలువాలు, పూలమాలలతో ఉపరితల గని పీవో వేణుగోపాల్, అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కోయగూడెం ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తి సాధనకు సర్వేయర్ కృషి చేశారన్నారు. కేవోసీ ఉపరితల గనికి వెంకటేశ్వర్లు అందించిన సేవలను కొనియాడారు. ఆయన భవిష్యత్తులో చేపట్టబోయే పదవులకు న్యాయం చేయాలని, మరిన్ని మంచి పదవులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీవో, మేనేజర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: డీఎస్పీ

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: గణేశ్ ఉత్సవ కమిటీలు ప్రభుత్వం ఆదేశించిన నిబంధనలు తప్పనిసారిగా పాటించాలని పాల్వచ డీఎస్పీ శ్రీనివాసులు ఉత్సవ కమిటీలకు సూచించారు. మంగళవారం పట్టణ పరిధిలోని వర్తక సంఘం భవనంలో పాల్వంచ పట్టణ, మండల గణేశ్ నవరాత్రి ఉత్సవ కమిటీలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఆయన మాట్లాడుతూ గణేశ్ ఉత్సవ కమిటీలు ఊరేగింపు సమయంలో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎలాంటి సౌండ్ బాక్స్ అమర్చరాదన్నారు. సమయంలో వాహనంపై మత్తు పదార్థాలు, మద్యం తీసుకెళ్లటం నిషేధమన్నారు. ఊరేగింపు సమయంలో ఇతర మతాల మందిరాల వద్ద వాహనాలను అపడం, ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా ఉండాలన్నారు. ప్రజలను రెచ్చగొట్టేలా ఉపన్యాసాలు,ఊరేగింపు సమయంలో రంగులు చల్లరాదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గనియా, పట్టణ, గ్రామీణ, ట్రాఫిక్ ఎస్సైలు కరుణాకర్, సత్యనారాయణ, రాజు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దు

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని మూడో పట్టణ సీఐ షుకూర్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి ఠాణాలో మూడోపట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీలకు అవగాహన సమావేశాన్ని కొనసాగించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఉత్సవాల్లో కేవలం భక్తి కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలన్నారు. ఉత్సవ కమిటీ బాధ్యతను ఒకరు నిర్వర్తిస్తూ వారి ఆధ్వర్యంలో కార్యకలపాలు కొనసాగించుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం తాగిన వారిని ప్రోత్సహించినా, మంటపాల వద్ద అలాంటి వారు గలాటాలు సృష్టించిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై అంజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు



ఉల్లి కొన్నా.. తిన్నా.. కన్నీరే!

చిల్లర ధర కిలోకి..

ఏప్రిల్ రూ. 6 నుంచి 8

మే, జూన్, జులై రూ. 10 నుంచి 12

ఆగస్టులో రూ. 25 నుంచి 30



మళ్లీ మొదలైన ఉల్లి లొల్లి | 15 రోజుల్లో రెట్టింపైన ధరలు | కేజీ రూ.30 దాటింది

సత్తుపల్లి, న్యూస్‌టుడే

నిన్న, మొన్నటి వరకు టమాట ధర టారెత్తించింది. ఇది క్రమేణా శాంతిస్తున్న సమయంలో ప్రస్తుతం ఉల్లి ధర ఉరకలెత్తిస్తోంది. వంట గదిలో నీరు ఎంత అవసరమో... ఏ కూర చేయాలన్నా ఉల్లి గడ్డలూ అంతే అవసరం. 15 రోజుల వ్యవధిలో ఉల్లి ధర కేజీ రూ. 15 నుంచి రూ. 30కి పెరిగింది. ఈ ధర మరింత పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఏడాదీ ఇదే సీజన్‌లో ఉల్లి ధర క్రమేణా పెరుగుతూ చివరకు కేజీ రూ. 100 ధర పలికింది. అప్పట్లో ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతుబజార్ల ద్వారా కేజీ రూ. 20 చొప్పున విక్రయించి కొంత మేర ఉల్లి మంటలను చల్లార్చింది. ఈ ఏడాదీ ఇదే పరిస్థితి కనిపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవలసి ఉంది. లేకుంటే గత ఏడాదిలానే సమస్య పునరావృతం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత ఏడాది పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొందరు హోల్‌సేల్ వ్యాపారులు ఉల్లి ఉత్పత్తులను గోదాముల్లో దాచు'కొని' దందా చేసే ప్రణాళికలో ఉన్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. పెరుగుతున్న ధరలను అలుసుగా తీసుకొని కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఉల్లి దిగుమతి చేసుకోవటం వలన రవాణా ఖర్చులు పెరగటంచే ధరలు పెంచాల్సి వస్తోందని ఉల్లి వ్యాపారులు అంటున్నారు.

జిల్లాలో అంతంతమాత్రంగానే సాగు..

పూర్వపు ఖమ్మం జిల్లాలో 2011 లెక్కల ప్రకారం 14,01,639 మంది జనాభా, 3,82,929 కుటుంబాలు ఉన్నాయి. ప్రతి ఇంట్లో నిత్యం కనీసం 100 గ్రాములకు తగ్గకుండా ఉల్లిపాయలు వినియోగిస్తారు. ఈ లెక్కన జిల్లాలో నిత్యం దాదాపు 400 క్వింటాళ్ల ఉల్లిని వినియోగిస్తారు.

ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలలో అక్కడక్కడ అడపా, దడపా తమ అవసరాలకు సరిపడా మాత్రమే ఉల్లి సాగు అవుతుంది.

రబీ సీజన్‌లో ఖమ్మం, కొత్తగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో రైతులు తమ అవసరానికి సరిపడా ఎకరం, అరెకరం విస్తీర్ణంలో ఏటా 100 నుంచి 150 హెక్టార్లలో ఉల్లి పండిస్తున్నారు.

ఉద్యాన శాఖ నుంచి రావసిన రాయితీలను ఎత్తివేయటంతో పూర్తి స్థాయిలో జిల్లా ప్రజల అవసరాలకు సరిపడా సాగు చేయలేకపోతున్నామని రైతులు పేర్కొంటున్నారు.

ఇటీవలి సంఘటనలతో..

కొద్ది నెలల క్రితం జరిగిన లారీల సమ్మె ప్రభావం ఉల్లి ఉత్పత్తులపై పడింది. దీనికి తోడు గత నెలలో కొద్ది రోజుల పాటు వరుసగా కురిసిన వర్షాలతో ఉల్లి గడ్డలు కుళ్లడంతో ఉత్పత్తులు తగ్గాయి. దీంతో ఇతర ప్రాంతాల్లోనూ రైతులు సాగు తగ్గించారు. దాని ఫలితంగా దిగుబడి తగ్గటంతో ఉల్లి ధరలు పెరుగుతున్నాయని అధికారులు, వ్యాపారులు పేర్కొంటున్నారు.

పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి..

దీంతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లి, గుంటూరు, ప.గో. జిల్లా తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం, కృష్ణా జిల్లా తిరువూరు, విజయవాడ నుంచి ఖమ్మం జిల్లాకు ఉల్లిగడ్డలు ఎక్కువగా దిగుమతి అవుతున్నాయి. సత్తుపల్లి, ఖమ్మం, మధిర, కొత్తగూడెం, భద్రాచలం తదితర పట్టణాలకు ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి ఉల్లి దిగుమతి అవుతోంది. స్థానిక హోల్‌సేల్ వ్యాపారులు వీటిని దుకాణాలకు అందజేస్తున్నారు.

అధికారులు వ్యక్తిగత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి: కలెక్టర్

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క అధికారి వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా పాలనాధికారి రాజీవ్‌గాంధీ అన్నారు. పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులకు ఇక్కడ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పాలనాధికారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉత్తమ పాలన అందించేందుకు నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యంతో పాటు సమర్థంగా, పారదర్శకంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ-మాడ్యూల్స్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. కార్యాలయంలో అధికారులు ఇతరులకు స్ఫూర్తిగా ఉండాలన్నారు. నిరంతరం మారుతున్న పరిస్థితులను అనుగుణంగా పరిపాలన మారుతూ ఉంటుదని, పరిపాలనలో జరిగే మార్పులకనుగుణంగా అంశాలను నేర్చుకొని సమర్థంగా విధులు నిర్వహించాలన్నారు. వివిధ శాఖాధికారులు 60 రోజుల్లో 15 ఈ-మాడ్యూల్స్ ద్వారా వ్యక్తిగత నైపుణ్యాలు, జ్ఞానానికి సంబంధించిన అంశాలను నేర్చుకోవాలన్నారు. అధికారులకు ఉండాల్సిన లక్షణాలు ఈ-మాడ్యూల్స్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతమంది అధికారులు సద్వినియోగం చేసుకుంటారో ప్రతి గ్రీవెన్స్‌డేలో తెలుసుకొంటామన్నారు. మూడు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 'నిన్నటి నేపథ్యం.. రేపటి సంకల్పం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్స్ ఛీప్ ప్లానింగ్ అధికారి బాలశౌరి, లక్ష్మణ్‌రావు, చావా శ్రీనివాస్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచార్య, డీఆర్డీవో జగత్‌కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



హాజరైన వివిధ శాఖల అధికారులు

సెప్టెంబరు 9న జాతీయ లోక్ అదాలత్

విజయవంతం చేయాలి: జిల్లా జడ్జి ఎం.లక్ష్మణ్

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: సెప్టెంబరు 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా జడ్జి ఎం.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం పోలీసు అధికారులు, న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించే విషయంలో 2012కు ముందు కేసులకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ముఖ్యంగా మధిర, సత్తుపల్లి పరిధిలో 2012 ముందు కేసులు ఎక్కువగా ఉన్నాయని వీటి పరిష్కారానికి పోలీసు అధికారులు మరింత సహకారం అందించాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి సెప్టెంబర్ ఒకటి నుంచి ముందస్తు లోక్ అదాలత్ ప్రక్రియ ప్రారంభమవుతుందని న్యాయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎన్.ప్రేమలత, కె.లలితకుమారి, బి.జ్ఞానేశ్వరరావు, ఎం.వెంకటరమణ, వినోద్‌కుమార్, అపర్ణాదేవి, రహెనా, గీతారాణి, సౌమ్య, ప్రాసిక్యూటర్లు అదనపు డెరెక్టర్ ఎస్.కె.రామారావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఎం. లక్ష్మణ్



హాజరైన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

గిరిజన సమాఖ్య జిల్లా బాధ్యుడు కల్లూరి

చర్ల, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగంలో గిరిజనుల కోసం కల్పించిన హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని గిరిజన సమాఖ్య జిల్లా బాధ్యుడు కల్లూరి వెంకటేశ్వర్లు ఆరోపించారు. చర్లలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినా గిరిజనుల కోసం కల్పించిన చట్టాలను ప్రభుత్వాలు తుంగలో తొక్కుతూనే ఉన్నాయని ఆయన ఆక్షేపించారు. గిరిజనుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న అటవీ హక్కు చట్టాన్ని ప్రభుత్వాలు అమలు చేయడం మరిచాయని ఆయన విమర్శించారు. పోడు భూముల పట్టాల సాధనకు రానున్న రోజుల్లో గిరిజనులు మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 24న భద్రాచలంలో జరగనున్న గిరిజన సమాఖ్య జిల్లా సదస్సుకు పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గోసంగి సాంబశివరావు, నరేశ్, చుక్కయ్య, రామారావు, గాంధీ, లక్ష్మీనారాయణ, రాఘవులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిరిజన సమాఖ్య జిల్లా బాధ్యుడు కల్లూరి

జీవో 54 రద్దు చేయాలని దీక్షలు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: జీవో 54 రద్దు చేయాలని భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట జీఎస్పీ నాయకులు రెండు రోజుల నుంచి రిలే దీక్షలు చేస్తున్నారు. గురువారం 2వ రోజు దీక్షలు ప్రారంభించిన జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య మాట్లాడారు. ఆదివాసీల స్వయంపాలన, హక్కును హరించే జీవో 54 అక్రమార్కుల అవినీతికి లైసెన్సులా ఉందని అన్నారు. ఐటీడీఏ సంస్థల్లో సుమారు 40 ఏళ్లకు పైగా వార్డెన్ వ్యవస్థ కొనసాగుతుందని ఏజెన్సీలో రాజకీయ పార్టీలు వ్యవస్థ కొనసాగుతుందని అన్నారు. వార్డెన్ వ్యవస్థ దోపిడీకి వెన్నుదన్నుగా నిలిచారని అందువల్లే వార్డెన వ్యవస్థ దశాబ్దాలుగా యథేచ్ఛగా కొనసాగుతోందని అన్నారు. గ్రామసభ చట్టం అమలు చేయడం వల్ల వార్డెన్ వ్యవస్థకు చెక్ పెట్టే అవకాశం ఉందని అన్నారు. దీక్షలలో శివ, వినోద్, అరుణ్, కిరణ్, ప్రియాంక, దివ్య, విజయకుమారి, సరిత పాల్గొన్నారు.



రెండోరోజు దీక్ష చేస్తున్న జీఎస్పీ నాయకులు

దళితులు హక్కుల సాధనకు ఉద్యమించాలి

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: దళితులంతా ఏకమై రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బందెల నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు దళితుల హక్కులను హరించేలా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దళిత వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని అన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలని, వివిధ రకాల హక్కుల సాధన కోసం ఈనెల 26న జిల్లా కేంద్రంలో డీహెచ్‌పీఎస్ ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అధ్యక్షులు సత్యానంద్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సభ్యులు రాంబాబు, నాగరాజు, బాబీ, జగన్, రాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బందెల నర్సయ్య

నవోదయ క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల విజేతలు వీరే

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో రెండ్రోజులుగా నిర్వహించిన తెలంగాణ విద్యాలయాల క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ - ఎగ్జిబిషన్ 2017-18 పోటీలు మంగళవారం సాయంత్రం ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలైన మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, మెదక్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్(కుమురంభీం)జిల్లాలకు చెందిన అథ్లెటిక్స్, సైన్స్ ఎగ్జిబిషన్‌కు దాదాపు 155 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల వివరాలను విద్యాలయం ప్రిన్సిపల్ బి.చక్రపాణి, పీఈటీలు మోహన్‌రావు, శైలజ రెడ్డి ప్రకటించారు. అండర్-19 బాలుర విభాగం షాట్‌పుట్‌లో శ్రీనాథ్(ఖమ్మం) తృతీయ స్థానంలో నిలిచాడు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంస పత్రంతోపాటు, బహుమతులు అందజేశారు.



షాట్‌పుట్ వేస్తున్న విద్యార్థిని

పదోతరగతి

సాంఘికశాస్త్రం

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. 8°4' – 37°6' ఉత్తర అక్షాంశాలు, 68°7' – 97°25' తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs

ప్రతిభ



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
✦ వ్యవధి: ఏడాది.
✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
✦ స్టయిపెండ్: నెలకు రూ. 4000 చెల్లిస్తారు.
✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: www.bheledn.com

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)
✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ **చివరి తేదీ: 2 సెప్టెంబరు**
✦ వెబ్‌సైట్: www.iprc.gov.in

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 32.
✦ రిజిస్ట్రార్ - 1.
✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
✦ జూనియర్ ఇంజినీర్ - 3. ✦ స్టాఫ్ నర్స్ - 4
✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: www.iitm.ac.in

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: 15 సెప్టెంబరు
★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: 4 సెప్టెంబరు

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 15116
✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
✦ పట్వారీ - 140
✦ లీగల్ అసిస్టెంట్ - 13
✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
✦ ప్రైమరీ టీచర్ - 4366
✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
✦ డ్రాయింగ్ టీచర్ - 295
✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్స్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
✦ మ్యూజిక్ టీచర్ - 46
✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ **చివరి తేదీ: 15 సెప్టెంబరు**
వెబ్‌సైట్: dsssbonline.nic.in

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోకమంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 16
✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ **చివరి తేదీ: 31 ఆగస్టు**
వెబ్‌సైట్: www.tiss.edu

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: 36
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ **చివరి తేదీ: 6 సెప్టెంబరు**
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి). అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి. లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ **చివరి తేదీ: 4 సెప్టెంబరు**
వెబ్‌సైట్: dme.ap.nic.in

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

✦ సీట్ల సంఖ్య: 23.
✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ. 750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ. 350) జత చేసి పంపాలి.
✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: www.skltshu.ac.in

హాయ్! బుజ్జీ!!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- **జి. వెంకట రమణ,** తూర్పునాయుడుపాలెం




టీచర్: రాముా! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- **పి. నారాయణ,** అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Partలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- **ఎస్. మణెమ్మ,** కాజీపేట


పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- **జి. రమేష్,** పెనుబర్తి

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Xantus, Xerus, Xray, Xiphias, X ray fish **చిలిపి ప్రశ్న:** పదీ అందులోనే ఉంటాయి! **ప్రశ్నలోనే సమాధానం:** 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేశ్

డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఏజెన్సీ గిరిజన విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్న నేపథ్యంలో డిటెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేశ్ డిమాండ్ చేశారు. స్థానిక మంచికంటిభవన్‌లో మంగళవారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తీవ్రం అవుతున్నాయన్నారు. విద్యార్థుల బలిదానాలతో సాధించిన ప్రత్యేక రాష్ట్రంలో విద్యార్థులు సమస్యలను ఎదుర్కోవడం అన్యాయమన్నారు. ఏ లక్ష్యం కోసం విద్యార్థులు తెలంగాణ కోసం ఆత్మార్పణ చేశారో ఆ కల నెరవేరడం లేదన్నారు. ప్రభుత్వ నిరంకుశ విధానాలనే కారణమని ఆరోపించారు. 2014-15 నుంచి 16-17 వరకు విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా జాప్యం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు, అధ్యక్షులు సతీష్, జిల్లా కమిటీ సభ్యులు హరికృష్ణ, మంగీలాల్, రాజు, అభిమన్యు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 1 నుంచి జాతీయ యోగాసన పోటీలు

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొనాలని ఆసక్తి ఉన్న వారు తనను సంప్రదించాలని యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా యోగా కల్చరల్ ఫెడరేషన్(ఏఐవైసీఎఫ్) ఆధ్వర్యంలో వచ్చే నెల 1, 2, 3వ తేదీల్లో నాసిక్‌లో 30వ జాతీయ యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు 9290210128, 8328478772లో సంప్రదించాలన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమా ఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్ పెప్పర్ ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్ పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్ప్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.


ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అధిక వర్షాలు - పైర్లలో జాగ్రత్తలు

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఖమ్మం ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

పత్తి పంటలో... : సాధ్యమైనంత వరకు చేలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని తీసివేయాలి.

వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోటానికి అంతర సేద్యం చేయాలి. అంతర సేద్యం చాలా రోజుల వరకు వీలుకాకపోతే కలుపు సమస్య ఎక్కువగా ఉంటే విత్తిన 45-60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ. క్విజలోపాప్ ఇథైల్ + పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ. కలిపి పిచికారీ చేసి కలుపును నివారించుకోవాలి.



వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు భాస్వరం వేయని రైతులు ఎకరానికి 50 కిలోల డీఏపీని విత్తిన 20-25 రోజుల సమయంలో వేసుకోవాలి. అధిక వర్షాలకు వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి, మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో...: మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించుకోవాలి. చేలో నిల్వ వర్షపు నీటిని కాల్వలు బోదెల ద్వారా ఎప్పటికప్పుడు తీసివేయాలి. తేమ ఎక్కువగా ఉన్న మొక్కజొన్న పొలంలో ఎకరాకు 25 కిలోల యూరియా + 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కల మొదళ్ల దగ్గర వేసుకుంటే కొంతవరకు తేమ ఒత్తిడిని తట్టుకుంటుంది. మొక్కజొన్నలో అంతరకృషి ఆలస్యమైతే, కలుపు నివారణకు టిమ్‌బొట్రియాన్(లాడిన్) కలుపు మందును ఎకరాకు 115 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

అపరాలు, మిరపలో...: పెసర, మినుము పైర్లలో పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉన్నందున, ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. 20-25 రోజుల దశలో ఉన్న పెసర, మినుము పైర్లలో కలుపు అధికంగా ఉంటే.. అంతరసేద్యం వీలుకానప్పుడు ఇమజిథాపిర్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 200 మి.లీ. కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి. వర్షాలకు అపరాల పంటలకు ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. మిరప నారుమళ్లలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

అధిక వర్షాలకు మిరప నారుకు నారుకుళ్లు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2, 3 సార్లు నారుమళ్లను తడపాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. చౌడు, క్షార నేలల్లో తప్ప అన్ని నేలల్లో సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు కూడా అనుకూలమే.

60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి.

మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రా. నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి సహకారం: పిడమర్తి

కొత్తగూడెం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే: ఎస్సీ రుణాల మంజూరులో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానం సాధించిందని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్సీ సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. సుమారు 25 వేల మంది అభ్యున్నతికి రూ.250 కోట్లు మంజూరు చేశామని, 2016-17 ఆర్థిక సంవత్సరానికి 645 మందిని ఎంపిక చేసి ఇప్పటికి 97 మందికి రూ.7.97కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. మండల స్థాయి కమిటీలతో అర్హులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆటో, కిరాణా, ఫ్యాన్సీ తదితర స్వయం ఉపాధి పనుల ద్వారా కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. రూ.5లక్షల పరిమితం గల ఈ రుణాలతో లబ్ధిదారులు జీవన స్థితిగతులను మెరుగుపర్చుకోవాలని కోరారు. స్కాప్ కింద 6,700 మంది లబ్ధిదారులుండగా జిల్లాలో 2017-18కి గాను 2542 మందిని గుర్తించామన్నారు. వీరిలో 112 మందిని గుడుంబా విక్రయాన్ని నిలిపివేయించి 92 మందికి గేదెలు, కిరాణం వంటివి నెలకొల్పేందుకు వంద శాతం రాయితీతో రూ.2లక్షల రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. యూబర్ కంపెనీ సహకారంతో ఓనర్ కమ్ డ్రైవర్‌గా రాష్ట్రంలో సెప్టెంబరు 4న 500 క్యాబ్‌లు ఇవ్వనున్నట్లు, వీటికోసం జిల్లాలో 103 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 13మందిని గుర్తించామన్నారు. విదేశీ విద్యకై 31 మంది ఎంపికయ్యారని, ఒక్కొక్కరికి రూ.20లక్షలు చెల్లిస్తున్నామన్నారు. ఏటా రెండు బ్యాచ్‌లుగా ఎంపికలు ఉంటాయని, ఇప్పటివరకు ఇది నాలుగోసారని స్పష్టం చేశారు. 2014-15లో 291, 215-16లో 738 మంది యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించలేదని, వీరిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి మహేశ్వర్ పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి

ఉద్యాన మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం మొదటిసారిగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తోందని, రైతులు హాజరై ఉద్యాన పంటలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ కోరారు. మంగళవారం తన కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27నుంచి 31వరకు అయిదు రోజుల పాటు హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్డులో ఈ మహోత్సవం ఉంటుందన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు రైతులను, సందర్శకులను అనుమతిస్తారని తెలిపారు. రైతులకు మేలు చేసే ఉద్యాన పంటల గురించి వివరించడంతోపాటు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే నని ప్రధాన ఉద్దేశమన్నారు. 'రైతులకు సంపద- జాతికి ఆరోగ్యం' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్సవం నిర్వహిస్తోందన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండించే పంటల గురించి వివరిస్తారన్నారు. ఉద్యాన విత్తనాలు, మొక్కలు, టిష్యూ కల్చర్, వివిద రకాల నర్సరీల పెంపకం, పూలు, అలంకరణ మొక్కల పెంపకం గురించి వివరిస్తారన్నారు. ఉద్యాన, సూక్ష్మసేద్యం పరికరాలు, కోల్డ్ స్టోరేజీ, పాలిహౌస్ ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తారన్నారు. పండ్లు, కూరగాయల మార్కెటింగ్ గురించి వివరించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర పరిశోధన సంస్థల ఫలితాలు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను శాస్త్రవేత్తలు వివరిస్తారన్నారు. ఔషధ, సుగంధ ద్రవ్యాల, బోన్సాయి మొక్కలు, ల్యాండ్ స్కేప్, వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించిన పుస్తకాలు సున్నితమైన మొక్కలు, పూలు ప్యాకింగ్ విధానం, అలంకరణల గురించిన ప్రదర్శనలు ఇక్కడ ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఉద్యాన శాఖాధికారి మరియన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జగత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పాల్వంచ సాంస్కృతికం: సీపీఎస్ పింఛను విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని అమలు చేయాలని పలు ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబరు 1న తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమ గోడపత్రాలను మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ గనియా, ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. నాయకులు రామకృష్ణ, ప్రభాకర్, యాకూబ్, పూర్ణచందర్‌రావు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. అలాగే టీపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాల్వంచ బాలుర ఆశ్రమ పాఠశాలలో గోడపత్రాలను ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తయ్య, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాలలో టీపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకుల గోడపత్రాల ఆవిష్కరణ



అన్వేష్‌ను అభినందిస్తున్న కలెక్టర్

జాతీయ స్థాయి పోటీలకు అన్వేష్

పాల్వంచ గ్రామీణం, కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో కిన్నెరసాని కళాశాల విద్యార్థి అన్వేష్(ఈఈటీ) అద్భుత ప్రతిభ చూపారు. ఈ నెల 17 నుంచి 20 వరకు రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన ఖోఖో పోటీల్లో పాల్గొని ఆల్‌రౌండర్ బహుమతి సాధించాడు. అక్టోబరు 24న మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విజేతను, శిక్షకుల్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ, గిరిజన కళాశాల ఆర్‌సీవో బురాన్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

సుమిత్రాదేవికి నాన్న పురస్కారం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: తెలంగాణాకు చెందిన ఎస్.సుమిత్రాదేవి నాన్న పురస్కారానికి ఎంపికయ్యారని గూటం తాతారావు కళావేదిక అధ్యక్షుడు డా.గూటం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. దివంగత గూటం తాతారావు విశిష్ట సాహిత్య పురస్కారం పేరుతో ఏటా నిర్వహిస్తున్న నాన్న అంశంపై ఇరు రాష్ట్రాల నుంచి అసంఖ్యాకంగా వచ్చిన కవితలలో ఖమ్మం జిల్లా కొత్తగూడేనికి చెందిన సుమిత్రాదేవి రచించిన దీర్ఘ కవితను ఎంపిక చేశామని, సెప్టెంబర్ 1న రాజమహేంద్రవరంలో నిర్వహించే కార్యక్రమంలో నగదు, జ్ఞాపిక, శాలువాతో ఆమెను సత్కరిస్తామని తెలిపారు.

షీటీమ్ చైతన్యగీతాలు ఆడియో ఆవిష్కరణ

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఈవ్‌టీజింగ్, ఆకతాయిల చేష్టలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు, విద్యార్థులు, యువతను చైతన్యపరిచేందుకు షీటీమ్ ఆధ్వర్యంలో చైతన్యగీతాలు రూపొందించినట్లు పోలీసుకమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. మంగళవారం స్పెషల్‌బ్రాంచ్ కాన్ఫరెన్స్ హాల్‌లో షీటీమ్ బృందాలతో కలిసి ఆయన సీడీని ఆవిష్కరించారు. షీటీమ్ సేవల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ గీతాలు దోహదపడతాయన్నారు. స్త్రీలను గౌరవించి సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన యువత అనుచిత ప్రవర్తనతో కేసుల్లో ఇరుక్కుంటే బంగారుభవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. చైతన్యగీతాల ద్వారా యువతలో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న షీటీమ్ బృందం ఇన్‌ఛార్జి సీఐ అంజలి, కళాబృందం కె. జాన్, అస్మా, సుధాకర్, లక్ష్మణ్‌లను సీపీ అభినందించారు. సీడీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏసీపీలు ఇస్మాయిల్, గణేశ్, శ్రీధర్‌రెడ్డి, సురేష్‌కుమార్, రాజేష్, షీటీమ్ పోలీసు బృందం పాల్గొన్నారు.



చైతన్యగీతాల ఆడియో ఆవిష్కరణ చేస్తున్న సీపీ

రాష్ట్రస్థాయికి జిల్లా క్రికెట్ ప్రతిభ

అధికార టోర్నీకి జిల్లా నుంచి ఇద్దరు ఎంపిక

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: ఎట్టకేలకు జిల్లా క్రికెట్ రంగంలోని క్రీడాకారులకు అధికారిక పోటీలు ఆడే అవకాశం దక్కింది. కిరాయి, స్మారక పోటీలకే పరిమితమైన జిల్లా క్రికెట్ ప్రతిభ ఇప్పుడు జిల్లా స్థాయిగల టోర్నీలవైపు అడుగులు వేస్తోంది. జిల్లా క్రికెట్ సంఘం ఇటీవల కాలంలో చేపట్టిన చర్యలు ఫలితాలను మెరుగు పర్చాయి. దీంతో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు నారాయణ, జి.నిశాంత్ మోయినుద్దుల్లా గోల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టులో స్థానం సాధించారు. ఈ క్రీడాకారులను జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి చేకూరి వెంకట్, సమన్వయకర్త మసూద్ అభినందించారు.

ఒప్పంద అధ్యాపకులకు వేతనాలు విడుదల

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే ఒప్పంద, గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులకు జూన్, జులై, ఆగస్టు వేతనాలను మంగళవారం ఇంటర్మీడియట్ కమిషనర్ విడుదల చేసినట్లు జిల్లా కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల శ్రీకాంత్, కార్యదర్శి జాన్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పదో పీఆర్‌సీ ప్రకారం పెంచిన వేతనాలను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

విధుల్లోనూ రాణించాలి: డైరెక్టర్

పాల్వంచగ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని జెన్‌కో డైరెక్టర్(ప్రాజెక్టులు) సి.రాధాకృష్ణ అన్నారు. కేటీపీఎస్ ఐదు, ఆరు దశలో ఆధ్వర్యంలో జరుగుతున్న టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ టోర్నమెంట్ క్రీడల్ని డైరెక్టర్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో కేటీపీఎస్ ఓఅండ్‌ఎం, శ్రీశైలం, కేటీపీపీ, జూరాల, విద్యుత్‌సౌధ, ఐదు, ఆరు దశల క్రీడాజట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం ఐదు, ఆరు దశల సీఈ టీఎస్ఎన్ మూర్తి, ఓఅండ్‌ఎం సమ్మయ్య మాట్లాడుతూ క్రీడలతో పాటు విధుల్లో రాణించి విద్యుత్ ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. పోటీతత్వంతో క్రీడలు ఆడాలన్నారు. ఎస్ఈ సంజీవయ్య, కృష్ణ, ప్రసాద్, ఎల్లయ్య, క్రీడల కార్యదర్శి వీరస్వామి, వైఎంటీకే రాజు, శ్రీనివాస్, కట్టా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభిస్తున్న డైరెక్టర్